రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

విలేఖరులు కావలెను

అన్ని జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును

పూర్తి వివరములకు : 7396014218 / 6302990763 సంప్రదించగలరు

చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 83 | బుధవారం 23 - 4 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 83 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 23 WEDNESDAY APRIAL 2025 PAGES : 8 Rs :2-00

## చంద్రబాబుకు తొలి ఓటమి.. లెక్కలు మారుతున్నాయ్!



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఎన్నికల ఫలితాల అనంతరం మొదటిసారి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పీఏసీ) సమావేశంలో పార్టీ శ్రేణులకు, ముఖ్య నేతలకు అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి కీలక దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం భయానక వాతావరణాన్ని సృష్టిస్తోందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వం అక్రమాలు, అవినీతి ప్రజల్లోకి వెళ్లకుండా డైవర్షన్ రాజకీయాలకు తెరలేపిందని ధ్వజమెత్తారు.

**ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన జగన్:**

రాష్ట్రంలో ఒక భయాన్ని సృష్టించి పాలన చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వైయస్ జగన్ ఆరోపించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు. చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా ఒక వ్యక్తిని ఇబ్బంది పెట్టడానికి, ఇరికించడానికి సాక్ష్యాలు సృష్టిస్తున్నారని, ఇందుకోసం ప్రజలను భయపెట్టి, ప్రలోభపెట్టి తప్పుడు సాక్ష్యాలు సేకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవస్థలన్నీ దిగజారిపోతున్నాయని, దుర్మార్గపు సంప్రదాయాలకు తెరలేపారని, ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాష్ట్రంలో అరాచకం తప్ప మరేమీ ఉండదని హెచ్చరించారు.ప్రభుత్వం అక్రమాలు, అవినీతిని ప్రజల నుంచి దారి మళ్లించడానికే డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని జగన్ విమర్శించారు. ఎంపీ మిథున్‌రెడ్డిని అన్యాయంగా ఇరికించాలని ప్రయత్నిస్తున్నారని, చంద్రబాబు తన కాలేజీ రోజుల్లో పెద్దిరెడ్డి ఎదిరించినందుకే కక్షగట్టి ఆ కుటుంబాన్ని వేధిస్తున్నారని ఆరోపించారు. అసలు లిక్కర్ స్కామ్ ఎవరి హయాంలో జరిగిందని ప్రశ్నించిన ఆయన, తమ ప్రభుత్వం ప్రైవేటు దుకాణాలను తీసివేసి, అమ్మకాల వేళను తగ్గించి, టాక్స్‌ను పెంచి అమ్మకాలను తగ్గించామని తెలిపారు. చంద్రబాబు హయాంలోనే స్కాంలు జరిగాయని, ఈ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.లులూ గ్రూపునకు భూమి కట్టబెట్టడం, నిర్మాణపు పనుల అంచనాలను విపరీతంగా పెంచి దోచుకోవడం వంటి ఘోరమైన దోపిడీని ఎప్పుడూ చూడలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తన ప్రభుత్వం మాదిరిగా చంద్రబాబు బటన్లు నొక్కకపోవడానికి కారణం బటన్ నొక్కితే నేరుగా ప్రజల ఖాతాల్లోకి వెళ్తుంది కాబట్టే, తనకు ఏమీ రాదని, అందుకే నేరుగా ఆదాయాలను దోచుకుంటున్నారని ఆయన విమర్శించారు.

## 1.20 కోట్ల ఉపాధి కూలీలకు ప్రమాదబీమా..

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయం**

**ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా ప్రభుత్వమే ప్రీమియం చెల్లింపు**

**కూలీల వివరాలతో ఫీల్డ్ అసిస్టెంట్లు బ్యాంకులో నమోదు చేయించాలి**



అమరావతి: రాష్ట్రం లోని ఉపాధి కూలీలందరికీ ప్రమాదబీమా చేయిం చాలని పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధిశాఖ నిర్ణయించింది. ఇటీవల మొగ ల్తూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధి కూలీలు చనిపోయినప్పుడు వారికి బీమా లేకపోవడంతో ఆ కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక సాయం అందని పరిస్థితి ఏర్పడింది. అలాంటి కుటుంబాలకు ఆసరాగా నిలిచేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకంలో పనిచేసే 1.20 కోట్ల మంది ఉపాధి కూలీలను ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, రాష్ట్రీయ స్వస్థ బీమా యోజన కిందకు తీసుకురావాలని నిర్ణయించారు. ఆ మేరకు పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూ షణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజకు ఆదేశాలి చ్చారు. మే 1వ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా కూలీల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని బ్యాంకుల్లో నమోదు చేయించేలా ఫీల్డ్ అసిస్టెంట్లను సన్నద్ధం చేయాలని ఆదేశించారు. దీంతో కమి షనర్ సోమవారం అన్ని జిల్లాల డ్వామా పీడీలతో మాట్లాడారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద ప్రీమియం ఒక వ్యక్తికి రూ.20 చెల్లిస్తే చాలు ఆ వ్యక్తి ప్రమాదంలో చనిపోయిన ప్పుడు రూ.2 లక్షల బీమా లభిస్తుంది. అదే విధంగా రాష్ట్రీయ స్వస్థ బీమా యోజన కింద రూ.450 ప్రీమియం చెల్లిస్తే పలు రకాల ప్రమాదాలకు బీమా లభిస్తుంది. ఈ రెండు పథకాల కింద రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి కూలీలను నమోదు చేయాలని కమిషనర్ ఆదేశించారు. మే 1వ తేదీకల్లా రాష్ట్ర వ్యాప్తంగా కూలీల నుంచి సంతకాలు తీసుకుని ఫీల్డ్ అసిస్టెంట్లు బ్యాంకుల వద్ద నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు కసరత్తు చేసి జూన్ లోపు నమోదు ప్రక్రియ పూర్తి చేసి ప్రతి ఉపాధి కుటుంబానికి భరోసా కల్పించాలని నిర్ణయించారు.

## విజయసాయిరెడ్డిపై అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే అరెస్టుల పర్వానికి తెరలేపిందని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. తమ పార్టీ నుంచి వెళ్లిపోయి తమపైనే విమర్శలు చేస్తున్న విజయసాయిరెడ్డి వంటి వారిని చూసి భయపడేది లేదని, ఆయన చంద్రబాబు చేతిలోకి వెళ్లారని దుయ్యబట్టారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.నిజాయతీగా పనిచేసిన ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులును అన్యాయంగా అరెస్ట్ చేశారని అంబటి మండిపడ్డారు. డీజీపీ స్థాయికి వెళ్లాల్సిన అధికారిని ఇలా అరెస్ట్ చేయడం దారుణమన్నారు. చంద్రబాబును గతంలో అరెస్ట్ చేశారన్న కక్షతోనే ఇప్పుడు పీఎస్ఆర్‌ను అరెస్ట్ చేశారని ఆయన ఆరోపించారు. అదే విధంగా, రాజ్ కసిరెడ్డిని కేవలం కక్ష సాధింపుతోనే అరెస్ట్ చేశారని అన్నారు. సినీ నటి జత్వాని అరెస్టు చట్ట ప్రకారమే జరిగిందని, ఆమె ఒక బ్లాక్ మెయిలర్ అని, ఈ విషయం ముంబైలో అందరికీ తెలుసని చెప్పారు.ఈ అరెస్టుల వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని అంబటి రాంబాబు ఆరోపించారు. లోకేశ్ సృష్టించిన 'ఉర్స్' అనే సంస్థకు రూ. 3 వేల కోట్ల విలువైన ఆస్తులను బదలాయించారని, ఈ విషయం బయటకు పొక్కకుండా ఉండేందుకే పీఎస్ఆర్, కసిరెడ్డిలను అరెస్ట్ చేసి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో దుర్మార్గమైన పరిపాలన సాగుతోందని, శాశ్వతంగా మీరే అధికారంలో ఉంటారని భావిస్తున్నారా? అని అంబటి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పోలీసుల విషయంలో న్యాయస్థానాలు మొట్టికాయలు వేస్తున్నా ప్రభుత్వానికి సిగ్గులేదని, ఇలాంటి దృష్టి మళ్లించే రాజకీయాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. గోరంట్ల మాధవ్ వ్యవహారంలో 11 మంది పోలీసు అధికారులను సస్పెండ్ చేయడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికారులను సస్పెండ్ చేయాల్సిన అవసరం లేదని, దీనికి బాధ్యత వహిస్తూ హోంమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో హోంమంత్రి, ఇతర అధికారులు లోకేశ్ కనుసన్నల్లో పనిచేస్తున్నారని అంబటి ఆరోపించారు. ఈ అక్రమ అరెస్టులకు చంద్రబాబు ప్రభుత్వం కచ్చితంగా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆ మూల్యం దేవుడు, ప్రజలు ఏ విధంగా నిర్ణయిస్తారో త్వరలోనే చూస్తారని అన్నారు.

## వాటికన్ సంప్రదాయానికి భిన్నంగా పోప్ ఫ్రాన్సిస్ చివరి కోరిక



అమరావతి: క్యాథలిక్ చర్చిల అధినేత పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూసిన సంగతి తెలిసిందే. తన అంత్యక్రియలకు సంబంధించి ఆయన కీలకమైన విషయాన్ని వెల్లడించారు. శతాబ్దాలుగా వస్తున్న వాటికన్ సంప్రదాయానికి భిన్నంగా, తన మరణానంతరం భౌతికకాయాన్ని వాటికన్ నగరం వెలుపల రోమ్‌లోని సెయింట్ మేరీ మేజర్ బాసిలికాలో ఖననం చేయాలని తాను కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ నిర్ణయం వెనుక బాసిలికాతో ఆయనకున్న ప్రత్యేక అనుబంధం ప్రధాన కారణంగా కనిపిస్తోంది.సాధారణంగా, మరణించిన పోప్‌ల భౌతికకాయాలను వాటికన్ నగరంలోని సెయింట్ పీటర్స్ బాసిలికా నేలమాళిగల్లో ఖననం చేయడం ఆనవాయితీగా వస్తోంది. అయితే, పోప్ ఫ్రాన్సిస్ ఈ సంప్రదాయాన్ని అనుసరించకూడదని నిర్ణయించుకున్నారు. 2023 డిసెంబర్ 12న మెక్సికన్ టెలివిజన్ వార్తా సంస్థ 'ఎన్‌'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. తన అంత్యక్రియల ఏర్పాట్లను సరళతరం చేయాలనే ఉద్దేశ్యంతో, వాటికి సంబంధించిన విషయాలను ఆర్చ్ బిషప్ డీగో జియోవని రవేలీతో ఇప్పటికే చర్చించినట్లు పోప్ ఫ్రాన్సిస్ పేర్కొన్నారు.రోమ్‌లోని సెయింట్ మేరీ మేజర్ బాసిలికాతో పోప్ ఫ్రాన్సిస్‌కు గాఢమైన అనుబంధం ఉంది. ముఖ్యంగా, ఆ చర్చిలో కొలువైన 'సేలస్ పోపులి రోమని'గా ప్రసిద్ధి చెందిన మేరీమాత, బాల ఏసు చిత్రాన్ని ఆయన ఎంతగానో ఆరాధిస్తారు. పోప్ హోదాలో విదేశీ పర్యటనలకు వెళ్లే ముందు, తిరిగి వచ్చిన తర్వాత ఆయన తప్పకుండా ఈ చిత్రం ముందు ప్రార్థనలు చేస్తుంటారు. ఈ ప్రత్యేక బంధమే తన చివరి విశ్రాంతి స్థలంగా బాసిలికాను ఎంచుకోవడానికి కారణమని తెలుస్తోంది.చారిత్రకంగా చూస్తే, పోప్‌లను వాటికన్ వెలుపల ఖననం చేయడం చాలా అరుదు. 1903లో మరణించిన పోప్ లియో-13 భౌతికకాయాన్ని మాత్రం ఆయన కోరిక మేరకు రోమ్‌లోని సెయింట్ జాన్ లేటరన్ బాసిలికాలో ఖననం చేశారు. ఇక సెయింట్ మేరీ మేజర్ బాసిలికాలో ఇప్పటివరకు ఆరుగురు పోప్‌ల అంత్యక్రియలు జరిగాయి. చివరిసారిగా 1669లో పోప్ క్లెమెంట్-9ను అక్కడ ఖననం చేశారు. సుమారు మూడున్నర శతాబ్దాల తర్వాత, పోప్ ఫ్రాన్సిస్ తన చివరి కోరిక ద్వారా మళ్లీ బాసిలికాకు ప్రాధాన్యత కల్పిస్తున్నారు.

## జగన్ చూసి రమ్మంటే ఇతడు కాల్చి వచ్చేవాడు

**పీఎస్సార్ అరెస్ట్ పై రఘురామకృష్ణరాజు స్పందన**



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సంచలనం సృష్టించిన ముంబై నటి కాదంబరి జెత్వానీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేసిన సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులును ఏపీ పోలీసులు నేడు హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. ఆయనను విజయవాడకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అరెస్టుపై అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు స్పందించారు. మంగళవారం ఉదయం టీవీలో ఈ వార్త చూసి సంతోషించానని ఆయన అన్నారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పీఎస్సార్ ఆంజనేయులు ఇంటెలిజెన్స్ చీఫ్‌గా అనేక అనైతిక కార్యక్రమాలకు పాల్పడ్డారని రఘురామ ఆరోపించారు. "జగన్ చూసి రమ్మంటే కాల్చి వచ్చిన వ్యక్తి ఇతడు" అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. నటి జెత్వానీ కేసుతో పాటు, తనపై జరిగిన దాడి కేసులో కూడా పీఎస్సార్ ఆంజనేయులు కీలక పాత్ర పోషించారని రఘురామ ఆరోపించారు.తనపై దాడి జరిగిన కేసులో పీఎస్సార్ ఆంజనేయులు ఏ2 (రెండో నిందితుడు)గా ఉన్నారని రఘురామ గుర్తుచేశారు. ఆయన అరెస్టుతో చాలా మంది తనకు ఫోన్ చేసి, తన కేసు పురోగతి గురించి అడుగుతున్నారని తెలిపారు. ఇదే కేసులో మరో ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ ప్రమేయం కూడా ఉందని, వీరిద్దరూ కలిసి తనపై దాడికి వ్యూహరచన చేశారని రఘురామ ఆరోపించారు.పీఎస్సార్ ఆంజనేయులును అరెస్టు చేసిన తరహాలోనే, తన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పీవీ సునీల్ కుమార్‌ను కూడా అరెస్టు చేస్తారా అని రఘురామ ప్రశ్నించారు. ఇప్పటివరకు సునీల్ కుమార్‌ను కనీసం విచారణకు కూడా పిలవలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. తన కేసులో విచారణ చాలా నెమ్మదిగా (రోడ్డు రోలర్ వేగంతో) సాగుతోందని, విచారణ ఒకసారి వేగం పుంజుకుంటే ఆగదని తాను నమ్ముతున్నట్లు చెప్పారు.తనపై సుమోటో కేసు నమోదు చేసిన సునీల్ నాయక్ అనే వ్యక్తి బీహార్ నుంచి రావడానికి నిరాకరిస్తున్నాడని రఘురామ తెలిపారు. అలాగే, తన కేసులో వైద్య నివేదికలు తారుమారు చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ ను ఇప్పటికే విచారిస్తున్నారని ఆయన వెల్లడించారు. పీఎస్సార్ ఆంజనేయులు అరెస్టుతో తన కేసు విచారణ కూడా వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వల్లభనేని వంశీకి మళ్లీ నిరాశ.. రిమాండ్ పొడిగింపు



అమరావతి: సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీకి మళ్లీ నిరాశే ఎదురైంది. ఆయన రిమాండ్‌ను ఎస్సీ, ఎస్టీ కోర్టు మరోసారి పొడిగించింది. మే 6 వరకు వంశీ రిమాండ్‌ను పొడిగించింది. ఈ కేసులో నేటితో ఆయన రిమాండ్ ముగుస్తుండటంతో వంశీ కస్టడీని మరోసారి పొడిగించాలంటూ పోలీసుల తరఫు న్యాయవాది కోర్టులో తమ వాదనలను బలంగా వినిపించారు. దీంతో వల్లభనేని వంశీతో పాటు మరో నలుగురు నిందితులకు ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు మే 6వ తేదీ వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ తీర్పునిచ్చింది. ఈ కేసులో వంశీ రిమాండ్ ఖైదీగా విజయవాడ జిల్లా జైలులో ఉన్న సంగతి తెలిసిందే.

# ఎడిటోరియల్

## పృథ్వి పరిరక్షణ పౌర కర్తవ్యం

'మాతా భూమి పుత్రోహం పృథివ్యా' ఈ భూమి నా తల్లి, నేను ఆమె కుమారుడిని అన్నది అథర్వణ వేదంలో చెప్పిన ఈ సూక్త భాగానికి భావం. ఈ రోజు ధరిత్రి దినోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో సమస్త జీవరాశులకు ఆధారమైన ఈ భూమిని కాపాడుకునే దిశగా ప్రతినబూనడం మనందరి కనీస బాధ్యత. ఈ విశాల విశ్వంలో జీవం మనుగడ ఉన్న భూమి లాంటి మరో గ్రహం ఉన్నట్లు ఇంతవరకు ఆధారాలు లేవు. చైతన్యపూరితమైన జీవం ఉన్నది ఈ భూమిపైనే. అరుదైన ఆ చైతన్యాన్ని మనం కాపాడుకోవాలంటే ఈ భూమిని కాపాడుకోవాలి. ఈ భూమి లేకపోతే ఈ చైతన్యం లేదు. మనం లేము. ఈ ఎరుకను భావితరాల్లో నింపేందుకు ప్రయత్నాలు మన నుంచే ప్రారంభం కావాలి. ఇందుకోసం ముందు మనం ఈ భూమిని కాపాడుకుని, భవిష్యత్ తరాలకు అందించాలి. భూమిని తల్లిగా మనసా వాచా కర్మణా భావిస్తూ, జీవం మనుగడకు ప్రకృతే ఆధారం అన్న గొప్ప ఎరుక వేదకాలంలోనే మన పెద్దలు తెలియజేశారు. ప్రకృతిని పరిరక్షిస్తే అది మనల్ని రక్షిస్తుందని నమ్మి, ఆచరించిన ధన్యభూమి మనది. చెట్టూ పుట్టకు మొక్కి, పాముకు పాలు పోసి, చీమకు చక్కెరపెట్టి, పశువుకు దణ్ణం పెట్టే సంస్కృతి మనది. అటువంటి సంస్కృతికి దూరం అవుతున్న కొద్దీ విపరిణామాలు దగ్గరవుతున్నాయి. ప్రకృతి గొప్పతనాన్ని వివరిస్తూ బోధించిన విజ్ఞానాన్ని అవహేళన చేసే పరిస్థితి దాపురించింది. పాశ్చాత్య అభివృద్ధి నమూనాతో ఈ భూమిని, భూమిని ఆవరించుకుని ఉన్న ప్రకృతిని విధ్వంసం చేయడం వల్ల దుష్ఫలితాలను ఎదుర్కొంటున్నాం. తాగునీటిని సీసాల్లో కొనుక్కోవాల్సిన దుస్థితికి చేరుకున్నాం.అంతేకాదు.. అకాల వర్షాలు, అతివృష్టి, అనావృష్టి, భూతాపం పెరిగిపోవడం వంటి విపత్తులతో అపార ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవిస్తున్నాయి. ప్రపంచంలో మంచి నీటికి, కొన్ని ప్రధాన నదుల పుట్టుకకు మూల వనరులు అయిన హిమానీ నదాలు (గ్లేసియర్లు) చాలా వేగంగా కరిగిపోతున్నాయన్న నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. వాతావరణ మార్పుల కారణంగా భూతాపం పెరిగి మంచు కొండలు, హిమానీ నదాలు చాలా వేగంగా కరిగిపోవడం కారణంగా నీటి చక్రం (మంచు కొండలు కరిగి నీటిగా మారడం, ఆ నీరు ఆవిరవడం, ఆవిరయిన నీరు వర్షంగా మారి తిరిగి భూమికి చేరడం%-% ఇదంతా ఒక క్రమబద్ధమైన చక్రం) అనూహ్య మార్పులకు లోనవుతోంది. ఫలితంగా తాగునీటి కొరత ఏర్పడడంతో పాటు సముద్ర మట్టం పెరిగిపోయి భూభాగం ముంపు ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. భూమిపై అందుబాటులో ఉన్న మంచి నీటిలో 70 శాతం మంచు, హిమానీ నదాల రూపంలో ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దాదాపు 200 కోట్ల మంది ప్రజలు... హిమానీ నదాలు, మంచు కరగడం వల్ల వచ్చే నీటిపై, కొండలపై నుంచి ప్రవహించే నీటిపై ఆధార పడుతున్నారు. ఒక్క 2023లోనే హిమానీ నదాలు వేగంగా కరగడం వల్ల 600 గిగా టన్నుల నీటిని కోల్పోయినట్లు నివేదికలు చెబుతున్నాయి. గత 50 ఏళ్ల చరిత్రలో ఇదే అత్యంత ఎక్కువ నష్టం. 1900 నుంచి ఇప్పటికి 20 సెంటీమీటర్లకు పైగా సముద్ర మట్టం పెరిగిందని నివేదికలు చెబుతున్న మాట ఎంతో కలవరపర్చే అంశం. ఈ పరిణామాలు ఇలాగే కొనసాగితే నీరు అత్యంత విలాస వస్తువుగా మారిపోతుంది. నీటి కోసం యుద్ధాలు సంభవిస్తాయి. ఇప్పటికే నీటి కోసం ప్రజల మధ్య, దేశాల మధ్య సంఘర్షణ వాతావరణం నెలకొని ఉండడం, పాత ఒప్పందాలను కాలరాయడానికి కూడా తెగబడడాన్ని మనం చూస్తున్నాం.నీటికి, అడవులకు అవినావాభావ సంబంధముంది. అడవులను కాపాడుకుంటే వర్షపాతం పెరుగుతుంది. వర్షపాతం పెరిగితే అది మళ్లీ అడవుల మనుగడకు ఉపయోగపడుతుంది. కానీ అభివృద్ధి పేరుతో అడవులను ఆక్రమిస్తూ, విధ్వంసానికి కారణమవడం వల్ల కూడా నీటి చక్రం తారుమారవుతోంది. అడవులు సహజసిద్ధమైన జలాశయాలు. వర్షపాతాన్ని ఇముడ్చుకుని భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండేలా కాపాడతాయి. అడవులను విచ్చలవిడిగా నరికివేయడం వల్ల పచ్చదనం తగ్గి, వర్షపాతం తగ్గి కరవు పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పారిశ్రామికీకరణకు ముందు ఉన్న ఉష్ణోగ్రతల కన్నా 2 డిగ్రీల సెల్సియస్ నుంచి 1.5 డిగ్రీల సెల్సియస్‌కు మించి ఉష్ణోగ్రతలు పెరగకుండా చేస్తే ప్రపంచంలోని ప్రాచీన హిమానీ నదాల్లో మూడింట రెండోవంతు హిమానీ నదాలను కాపాడుకోవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇందుకు కర్బన ఉద్గారాలను తగ్గించడం అత్యంత అవసరమైన పని. భూతాపంలో పెరుగుదల 2 డిగ్రీల సెల్సియస్ %-% 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేయాలన్న పారిస్ ఒప్పందానికి మన దేశం కట్టుబడి ఉంది. అభివృద్ధి చెందిన దేశాలు చిత్తశుద్ధితో ఈ ఒప్పందానికి కట్టుబడడంతో పాటు కర్బన ఉద్గారాలను తగ్గించడానికి కావాల్సిన నిధులను అభివృద్ధి చెందుతున్న దేశాలకు అందిస్తే సమస్త మానవాళికి మేలు. భారతదేశ పౌరులుగా మనమందరం కూడా మనవంతు కర్తవ్యం నెరవేర్చాలి. పెట్రోలు, డీజిల్ వంటి శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించుకుంటూ పునర్వినియోగ ఇంధనం వైపు, శుద్ధ ఇంధనం వైపు మరలాలి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ ఇంధన వనరుల్లో సౌర విద్యుత్తు ఉపయుక్తం. గృహ వినియోగానికి సౌర విద్యుత్తును కేంద్ర ప్రభుత్వం రాయితీతో ప్రోత్సహిస్తోంది. ప్రజలు దీన్ని పెద్ద ఎత్తున ఉపయోగించుకోవాలి. ఇప్పుడు ఎక్కువ మంది ఇళ్లల్లో తాగునీటికి ఆర్వో పరికరాలను వాడుతున్నారు. వాటిల్లో నీటి వృథా ఎక్కువగా ఉంటుంది. ఆ నీటిని వృథాగా సింకుల్లోకి వదలకుండా మొక్కలకు పారేలా ఏర్పాట్లు చేసుకోవాలి. లేదంటే ఆ నీటిని సమీకరించే ఏర్పాటు చేసుకుని ఇతరత్రా అవసరాలకు వాడుకోవాలి. నీటిని పునర్వినియోగించుకునే పద్ధతులను అలవర్చుకోవాలి.భూమి సహజ స్వభావాన్ని నాశనం చేస్తున్న అంశాల్లో ప్లాస్టిక్ ఒకటి. ఈ రోజు మన జీవితాల్లోకి ప్లాస్టిక్ బాగా చొచ్చుకొచ్చేసింది. పాత్రల నుంచి ప్యాకేజింగ్ వరకు అంతా ప్లాస్టిక్కే. ప్లాస్టిక్‌పై సరైన అవగాహన లేకుండా వినియోగిస్తే, దానివల్ల వాటిల్లే నష్టం ఎక్కువ. మైక్రోప్లాస్టిక్స్ దీర్ఘకాలంలో విషపూరిత రసాయనాలు విడుదల చేస్తాయని, అవి ఆహార చక్రంలోకి చేరి మానవాళి సహా జీవజాలం మొత్తానికి తీవ్ర హాని కలిగిస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రతి ఏటా 460 మిలియన్ మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్‌ను ఉత్పత్తి చేస్తుంటే 20 మిలియన్ మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ పర్యావరణంలోకి చేరుతోంది. ఇది భూమిలో తొందరగా కలవదు. దీంతో జీవావరణానికి చాలా నష్టం జరుగుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దాదాపు 10 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ ప్రతి ఏటా సముద్రాల్లో కలుస్తూ జీవావరణానికి విపరీత నష్టం కలిగిస్తోంది. సాధ్యమయినచోట వస్తువులను తీసుకువెళ్లడానికి ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జౌళి సంచులు వంటివి ఉపయోగించాలి. ప్లాస్టిక్ పాత్రలకు బదులు మట్టి పాత్రలు, దీర్ఘకాలం మన్నే స్టీలు పాత్రల వంటివి వాడుకోవాలి. జలవనరులను కలుషితం చేయడం, ఎక్కడికక్కడ చెత్త పారవేయడం వంటివి కూడా భూమి స్వభావాన్ని ప్రభావితం చేస్తున్నాయి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. తడిచెత్త, పొడిచెత్తను వేరు చేస్తూ పునర్వినియోగానికి వీలుగా ఉన్నవాటిని పునిర్వియోగరూపంలోకి తీసుకొచ్చే ఏర్పాట్లు, ఇంధనం ఉత్పత్తి చేసే ఏర్పాట్లు, అందుకు తగ్గ విధానాలున్నా ఆచరణలో ఇంకా చాలా అవరోధాలున్నాయి. మన సమాజం ఇంకా ఈ పద్ధతులకు అలవాటుపడలేదు. నినాదాలకు పరిమితం కాకుండా ప్రజల్లో క్షేత్రస్థాయి నుంచే మార్పు వచ్చేలా ఆచరణాత్మక విధానాలు రూపొందించి అమలు చేయాలి.మన మనుగడకు ఆధారం అయిన ఈ ధరిత్రిని కాపాడుకోవడానికి మనమందరం ఈ పంచసూత్రాలను అవలంబించాలి: 1. వినియోగ తత్వాన్ని తగ్గించుకుంటూ దీర్ఘకాలం మన్నే వస్తువులను వాడడంబి 2. చెట్లను విచ్చలవిడిగా కొట్టకుండా, వీలయినన్ని ఎక్కువ మొక్కలు నాటుతూ అటవీ సంపదను పెంచడంబి 3. శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించుకుంటూ సౌరవిద్యుత్తు వంటి శుద్ధ ఇంధనం వైపు మరలడంబి 4. జలవనరులను పరిరక్షించుకోవడం, ఆక్రమణలను తొలగించడంబి 5. పూర్వ ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు ప్రకృతి వనరుల పరిరక్షణపై అవగాహన కల్పించడం, ఆచరణలో పెట్టించడం. 'సుజలాం సుఫలాం మలయజశీతలామ్ సస్యశ్యామలాం మాతరం వందే మాతరం' అంటూ స్వరాజ్య ఉద్యమ సమయంలో మన భారత భాగ్య విధాతలు కలలుగన్న కాలుష్యరహితమైన భూమిని భవిష్యత్ తరాలకు అందించడమే ఆ మహనీయులకు అందించే నిజమైన నివాళి అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ ప్రకృతి సంపదకు మనం ధర్మకర్తలమే కానీ యజమానులం కాదన్న జాతిపిత మహాత్మాగాంధీ బోధనలను ఆచరణలో చూపించాలి. ప్రకృతి వనరుల పరిరక్షణ కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు. అది మనందరి బాధ్యత అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించినప్పుడు ఈ స్ఫూర్తి తరతరాలకు పరిఢవిల్లుతుంది.

## ప్రజలు ప్రభుత్వ సేవలను పొందేందుకు "మనమిత్ర వాట్సాప్ సేవ పోర్టల్" రిజిస్ట్రేషన్ చేయించాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల)ఏప్రియల్ 22 : గ్రామ సచివాలయ మరియు వార్డు సచివాలయాల ద్వారా నిర్వహించే సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. మంగళవారం, స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మరియు వార్డు సచివాలయాల ద్వారా నిర్వహించే వివిధ సర్వేలపై ఆయన ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మనమిత్ర వాట్సాప్ సేవ పోర్టల్ ద్వారా ప్రజలు ప్రభుత్వ సేవలను పొందేందుకు రిజిస్ట్రేషన్ చేయించాలని ఆయన ఎంపీడీవోలను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది వారి పరిధిలోని క్లస్టర్లలో ఇంటింటికి వెళ్లి అక్కడ వారితో మనమిత్ర యాప్ ద్వారా కలిగే ప్రయోజనాలు తెలియజేసి, వారికి కరపత్రాలు అందజేయాలని ఆయన అన్నారు. వారి ఫోన్ లో మన మిత్ర యాప్ ను డౌన్లోడ్ చేయించాలన్నారు. అందులో వారిచే హాయ్ అని టైప్ చేయించాలని ఆయన అన్నారు. తరువాత వారి ఫోటోను యాప్ లో అప్లోడ్ చేయాలని ఆయన అన్నారు. ఒకవేళ ప్రజలు వారి యొక్క ఫోటోలను అప్లోడ్ చేయుటకు ఇష్టపడని పక్షంలో వారి ఇంటిని అయినా ఫోటో తీసి అప్లోడ్ చేయాలన్నారు. దాని ద్వారా సర్వే పూర్తి అవుతుందని ఆయన తెలిపారు.మనమిత్ర యాప్ ద్వారా 210 ప్రభుత్వ సర్వీసులు మే 1 నుండి అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు. ఒక సచివాలయ ప్రాంతం నుండి వేరొక సచివాలయ ప్రాంతానికి వలస వెళ్లిన వారి యొక్క కుటుంబాల సర్వేను పూర్తి చేయాలన్నారు. ఇంటి వద్ద పని కి సంబంధించిన సర్వే పూర్తి అయినదని, అందులో 125 మందిని గుర్తించడమైనదని, వారిలో ప్రభుత్వం చే నిర్వహించబడిన పరీక్షలో 30 మంది అర్హత పొందియున్నారని వారికి త్వరలో పని కల్పన జరుగుతుందని ఆయన తెలిపారు. ఆధార్ లేని పిల్లల సర్వేలో 1091 మందికి వెరిఫికేషన్ చేయాలన్నారు. వారికి ఆధార్ ఉందా లేదా, జనన ధ్రువీకరణ పత్రం ఉన్నాయా లేదా అని చూడాలన్నారు. బర్త్ సర్టిఫికెట్లు ఉండి ఆధార్ లేని వారికి వెంటనే ఆధార్ ఎన్రోల్మెంట్ చేయాలని ఆయన తెలిపారు. బర్త్ సర్టిఫికెట్ లేని వారు ఆర్డిఓ దగ్గర నుండి ధ్రువీకరణ పత్రం పొంది ఆధార్ ఎన్రోల్మెంట్ చేయాలని ఆయన తెలిపారు. ఇంటి చిత్రాలు మరియు గృహాల జియో కోఆర్డినేషన్ సర్వేను వేగవంతం చేయాలని ఆయన తెలిపారు. సచివాలయాల ద్వారా నిర్వహించే సర్వేలన్నింటిని ఈనెల 30వ తేదీ లోపు పూర్తి చేయాలని ఆయన ఎంపీడీవోలను ఆదేశించారు. సచివాలయ సర్వీసుల ద్వారా వసూలు చేసిన మొత్తాలను ఎప్పటికప్పుడు బ్యాంకులో డిపాజిట్ చేయాలని, అందుకు సంబంధించి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆయన ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీదారుల ప్రజాభిప్రాయాలపై వారిని సంప్రదించి వారు సంతృప్తిని వ్యక్తపరిచే విధంగా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఐ వి ఆర్ ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు మరలా పునరావృతం కాకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 60 సంవత్సరాల వయస్సు నిండిన వారికి క్రొత్తగా సీనియర్ సిటిజన్ కార్డుల కొరకు యాప్ ను అందుబాటులోనికి తీసుకువచ్చిందని, అందులో 60 సంవత్సరాల పైబడిన వారి వివరాలను నమోదు చేసి వారికి కార్డు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ మరియు వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, రేపల్లె డిఎల్డిఓ పద్మ, చీరాల డి ఎల్ డి ఓ పద్మావతి, అన్ని మండలాల ఎంపీడీవోలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం లోని "ప్రతి ఒక్కరి అభివృద్ధే నా లక్ష్యం: వేగేశన నరేంద్ర వర్మ రాజు





రాయల్ జర్నలిజం(బాపట్ల)ఏప్రియల్ 22 : ప్రజల అభీష్టమే నా మార్గం అని నమ్మి ప్రజల మధ్య పర్యటిస్తూ ప్రజల సమస్యలే తనకు ప్రాధాన్యమంటున్నారు నియోజకవర్గ శాసన వేగేశన నరేంద్ర వర్మ రాజు. మంగళవారం "మన వార్డు మన ఎమ్మెల్యే" కార్యక్రమములో బాగంగా స్థానిక పట్టణంలోని 3వ వార్డులో పర్యటించి, ప్రజల దైనందిన సమస్యలను నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా నియోజకవరగా శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ అర్హత కలిగిన వారికి తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, పంపిణీకి వేగం చేకూర్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మురుగు నీటి కాలువలు మరియు డ్రైనేజీ కాలువలు నిండిపోయి సురక్షితంగా ప్రవహించని ప్రాంతాల్లో తక్షణమే స్పందించి శుభ్రపరిచేలా అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ సమస్యలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న ందున వెంటనే పరిష్కరించాలని అధికారులకు స్పష్టంగా తెలిపారు. ప్రత్యక్షంగా ప్రజల సమస్యలను విని తక్షణమే చర్యలు తీసుకునే చొరవ అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలు అంది ంచారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమీషనర్ రఘునాథ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మాజీ పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.





## భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు ప్రకృతిని కాపాడుకోవాలి: జిల్లా ఎస్పీ తుషార్ డూడి



రాయల్ జర్నలిజం(బాపట్ల)ఏప్రియల్ 22 : ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ పాటిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ప్రజలకు సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో చెరుకుపల్లిలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (%×ఞూ%) కు చెందిన విద్యార్థులు, నిర్వాహకులు జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసినారు. జిల్లా ఎస్పీ పాఠశాల విద్యార్థులు, నిర్వాహకులు ఏప్రిల్ 22 తేది వరల్డ్ ఎర్త్ డే పురస్కరించుకొని ప్రజలకు పర్యావరణ స్పృహ బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వరల్డ్ ఎర్త్ డే ను పురస్కరించుకొని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు నిర్వాహకులు కలిసి పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత ప్రజలకు గుర్తు చేసే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీ యమన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమి పై కాలుష్య సమస్య తీవ్రంగా మారిపోయిందన్నారు. ఇది ప్రకృతికి ఎంతో హాని కలిగిస్తుందన్నారు. భూమిని రక్షించడం మన బాధ్యత ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు జీవనశైలిలో మార్పులు తీసుకురావాలన్నారు. పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం నుండి భూమిపై ఉన్న జీవరాసులు, చెట్లు కాపాడుకోవాలన్నారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ పాటిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. వాటి స్థానంలో త్వరగా భూమిలో కలిసిపోయే పదార్థాలతో తయారుచేసే కవర్ లు, సంచులను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు ఏడుకొండలు రెడ్డి, వందన శర్మ, సుభాష్ చంద్ర బోస్, శివ ప్రసాద్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాలలో వలసలు నివారించాలంటే జీవనోపాధి చూపాలి: జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

**-ఉపాధి హామీ పనులలో అవినీతి, అక్రమాలు జరిగితే కఠినంగా చర్యలుంటాయి**

**-పంట కాల్వలలో నీరు లేనప్పుడే పనులు చేపట్టాలి**

**-ప్రతిరోజు జిల్లాలో 50 వేల పని దినాలు దాటేలా చర్యలు తీసుకోవాలి**





రాయల్ జర్నలిజం(బాపట్ల)ఏప్రియల్ 22 : ఉపాధి హామీ పథకం కింద అధికారులు విస్తృతంగా పనులు గుర్తించి, నిరుపేదలకు జీవనోపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపడుతున్న అభివృద్ధి పనులపై జిల్లా, మండల స్థాయి అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమీక్ష నిర్వహించారు. వీక్షణ సమావేశం ద్వారా క్షేత్రస్థాయి అధికారులతోను ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో వలసలు పూర్తిగా నివారించాలంటే నిరుపేదలకు జీవనోపాధి చూపాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా అభివృద్ధి పనులు విస్తృతంగా చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో చెరువులు, పంట కాల్వల పూడికతీత, మరమ్మతులు చేయాలని, అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు బాపట్ల జిల్లాలో 50 వేల పని దినాలు దాటేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యాలకు మించి పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఏడాదిలో 73 లక్షల పని దినాలు కల్పించాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలన్నారు. నిరుపేదలకు పని కల్పిస్తే జిల్లా జిడిపి పెరుగుతుందనే విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. యంత్రాలతో పని చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చుండూరు మండలంలో పనుల పురోగతి లేకపోవడం ఏమిటని సంబంధిత ఎంపీడీవోను కలెక్టర్ నిలదీశారు. కథలు చెప్పడంమాని, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలన్నారు. లక్ష్యాలను 50% చేరుకోలేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. యద్దనపూడి, వేమూరు మండలాలలోనూ పురోగతి లేకపోవడం ఏమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. దొంగ మస్టర్లు వేస్తున్నారనే ఆరోపణలు వినపడుతున్నాయని, వాటిపై విచారణ అధికారులను నియమిస్తాం, క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలిస్తానని చెప్పారు. ఉపాధి హామీ పనులలో అవినీతి, అక్రమాలు జరిగితే కఠినంగా చర్యలు0టాయని హెచ్చరించారు. అక్రమాలకు తావులేకుండా చిత్తశుద్ధితో అధికారులు పనిచేయాలని మార్గ నిర్దేశం చేశారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో జిల్లా వ్యాప్తంగా 1.09 లక్షల మొక్కలు ఈ సంవత్సరంలో అధికారులు నాటించాలని కలెక్టర్ చెప్పారు. రహదారుల వెంట 120 ఎకరాలలో మొక్కలు నాటాలని తెలిపారు. 52 కిలోమీటర్ల మేర పంట కాల్వల గట్లపై మొక్కలు నాటడం లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. 3,257 ఎకరాలలో ఉద్యాన పంటలు నాటాలన్నారు. అందులో భాగంగా బాపట్ల మండలంలోనే 484 ఎకరాలలో మొక్కలు నాటాలన్నారు. మిగిలినవి ఆయా ప్రాంతాలలో నాటాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలోని కనీసం 20 ఎకరాలలో మొక్కలు నాటడం లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఐదు హెక్టార్లలో మడ అడవులు పెంచాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లాలన్నారు. ఒక వెయ్యి ఎకరాలలో సామాజిక వనాలు ఏర్పాటు చేయాలన్నారు. 25 మండలాలలో 25 పల్లె వనాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. తీర ప్రాంతాలలో పండ్ల మొక్కలు విస్తృతంగా నాటాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. జిల్లాలోని తీర ప్రాంతం వెంట 30 వేల మొక్కలు నాటాలని, అవి పెరిగే వరకు పర్యవేక్షణ ఉండాలన్నారు. తీర ప్రాంతాలలో 40 రిసార్ట్లు లు ఉన్నందున వాటి ఎదురుగా నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత రిసార్ట్ల యజమానులదేన్నారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. సూర్యలంక, వాడరేవు, రామాపురం తదితర బీచ్ లు సుందరీకరణ చేసి అహ్లాదాన్ని పంచే పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని ఆయన చెప్పారు. ఉపాధి హామీ పనులను ఈనెలాఖరులోపు గుర్తించాలని, మే నెలలో ప్రతిపాదనలు, తదుపరి మంజూరు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జూన్ నెలలో పనులు ప్రారంభించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో కమిటీలు వేయాలన్నారు. నాలుగువేల ఇంకుడు గుంతలు నిర్మించాలని లక్ష్యం కాగా ప్రస్తుతం 1,952 ఇంకుడు గుంతలు నిర్మించడం ఏమిటన్నారు. ఉపాధి హామీ పనుల అనుసంధానంపై అధికారులకు కనీసం అవగాహన లేకపోవడం ఏమిటని పలువురిని నిలదీశారు. మీరు పనిచేస్తున్న విధుల పట్ల కనీసం అవగాహన లేకపోతే ఎలా పని చేస్తారు, నిబద్ధతతో పనిచేయాలని ఆయన మందలించారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉద్యాన పంటలు లక్ష్యం మేరకు నాటాలని ఆయన చెప్పారు. పంట కాల్వలలో నీరు లేనప్పుడే పనులు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి విజయలక్ష్మి, ఎంపీడీవోలు, ఏపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి నేతల సమన్వయ సమావేశం



ఏలూరు: స్థానిక ఏలూరు జిల్లా ప్రజాపరిషథ్ అతిథిగృహంలో గల సమావేశమందిరంలో ఏలూరు జిల్లా ఇంచార్జి మంత్రి పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ మరియు హౌసింగ్ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి అధ్యక్షతన జరిగిన కూటమి నేతల సమన్వయ సమావేశంలో పాల్గొన్న ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు. ఈ కార్యక్రమంలో కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాసు, ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణ, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, ఏలూరు జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు, ఉమ్మడీ పశ్చిమగోదావరి జిల్లా జనసేన అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, ఉమ్మడీ పశ్చిమగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు విక్రం కిషోర్, చింతలపూడి మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ కృష్ణ, ఉంగుటురు బిజెపి ఇంచార్జ్ శరణాల మాలతీరాణి ఇతర కూటమి ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## వరిధాన్యం రైతు సేవ కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడానికి చర్యలుతీసు కుంటాం: జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి




రాయల్ జర్నలిజం(బాపట్ల)ఏప్రియల్ 22 : జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యా%శీ% కొనుగోలు చేయడానికి ప్రభుత్వం నుండి 30 వేల మెట్రిక్ టన్నులు ఆదనపు లక్ష్యాలను సాధించ డానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోవరిధాన్యం కొనుగోలు చేయడానికి తీసు కోవలన చర్యల పై జిల్లా కలెక్టర్ వ్యవసాయశాఖ అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైతు సంఘాలు ప్రతినిధులు, రైతులు మరియు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతిని ధులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ మరియు లేట్ ఖరీఫ్ రబీ సీజన్లుతో కలిపి 1లక్ష 80 మెట్రిక్ టన్నులు వరి ధాన్యం దిగుబడులు వచ్చాయని ఆయన అన్నారు. ప్రభుత్వం జిల్లాలో 30 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించ డం జరిగిందని అని చెప్పారు. బాపట్ల నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే రైతుల నుండి 47 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. బాపట్ల నియోజ కవర్గంలో రైతులు వద్ద 47 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం నిల్వలు ఉన్నాయని ఆయనఅన్నారు. ప్రస్తుతం రైతులు పండించిన వరి ధాన్యం పదివేల మెట్రిక్ టన్నుల రైతు సేవ కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడానికి చర్యలుతీసు కుంటా మని ఆయన చెప్పారు. గ్రామాలలో రైతు సేవా కేంద్రాలకు ముందుగా ధాన్యం తెచ్చిన రైతుల నుండి ముందుగా పంట కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. రాబోయే సీజన్ లో 5204 బి.పి.టి రకం పంటలు సాగు చేసే విధంగా రైతులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రైతులు వరి ధాన్యంలో కొత్త రకాలు పండించే విధంగా వ్యవసాయ శాఖ అధికారుల నుండి సూచనలు సలహాలు తీసుకోవాలని ఆయన చెప్పారు. రైతులు ఒకే రకమైన పంటలు కాకుండా పంట మార్పిడి విధానానికి వెళ్లాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన చెప్పారు. బాపట్ల నియోజకవర్గంలో ఖరీఫ్, లెట్ ఖరీఫ్ రబీ తో కలిపి 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయవలసి ఉందన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా మంత్రులతో కలిసి జిల్లాకు మరో 30 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడానికి అదనపు లక్ష్యాలను ఇవ్వ వలసిందిగా కోరతా మని ఆయన చెప్పారు. రాబోయే సీజన్ లో డిమాండ్ మేరకు వరి సాగును చేయాలని ఆయన



రైతులను కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ , జిల్లామార్కెటింగ్ శాఖ అధికారి రమేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల జీవన పరిస్థితులు మెరుగుపరుస్తాం..

ఏలూరు/బట్టాయిగూడెం, . పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మెరుగైన జీవన పరిస్థితులు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. మంగళవారం బుట్టాయిగూడెం మండలం రెడ్డి గణపవరం లోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు అంత్యోదయ అన్న యోజన కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలోని నిర్వాసితుల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ బహుళార్ధసాధక సాగునీటి ప్రాజెక్ట్ అయిన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి తమ భూములు త్యాగంచేసిన 35 వేల మంది నిర్వాసితుల త్యాగాలను తమ ప్రభుత్వం ఎప్పటికీ మరచిపోదని, వారిని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల పోలవరం పర్యటన సందర్భంగా నిర్వాసితుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వాటిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. నిర్వాసితులకు ఆహార భద్రతాకీ అంత్యోదయ అన్నా యోజన కార్డులు అందజేసి వారికి ప్రతినెలా 35 కేజిల బియ్యన్ని ఉచితంగా అందిస్తున్నామన్నారు. నిర్వాసితుల కుటుంబాలలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, ఇందుకోసం ప్రత్యేక సర్వేని నిర్వహిస్తామన్నారు. పునరావాస కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యా, వైద్యం తదితర మౌలిక సదుపాయాలను ఆరు నెలలులోగా కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కాలనీలలో ఎట్టిపరిస్థితులలోను త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పోలవరం నియోజకవర్గంలో రోడ్డు అభివృద్ధికి గత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే 27 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరో 20 కోట్ల రూపాయలు మంజూరు చేస్తామని మంత్రి చెప్పారు. నిర్వాసితులకు నిబంధనల మేరకు పరిహారాన్ని పూర్తిస్థాయిలో అందిస్తామ న్నారు. రాష్ట్రంలో 4.64 కోట్ల రైస్ కార్డు హోల్డర్లకు ప్రతినెల బియ్యన్ని అందిస్తున్నామన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీని త్వరలో చేపడతామని మంత్రి చెప్పారు. కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా సమాన ప్రాధాన్యతనిస్తున్నదని, రాష్ట్రంలోని 63 లక్షల మందికి ప్రతినెల 2 వేల 700 కోట్ల రూపాయలను పెన్షన్లుగా అందిస్తున్నామన్నారు. రానున్న విద్యా సంవత్సరం నుండి 9 వేల 600 రూపాయలతో తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో పథకం వర్తింప చేస్తామన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ సౌరబ్ గౌర్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు అంత్యోదయ అన్నా





యోజన కార్డులు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించిన వెంటనే పునరావాస కాలనీలో మొదటివిడతలో సర్వే చేసి కార్డులు అందిస్తున్నామని, ఇంకా అర్హులైవరైనా ఉంటే వారికి కూడా అందిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ముంపు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి అంత్యోదయ అన్నా యోజన అర్హులని గుర్తించడం జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబాలకు ప్యాకేజి తో పాటు ఆయా కుటుంబాలు జీవన ప్రమాణాల స్థాయిని పెంచేం దుకు వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నమన్నారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ పేదల, రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. ఎన్నడూలేని విధంగా రైతుల నుండి సేకరించిన ధాన్యానికి 6 నుండి 24 గంటలలోగా వారి ఖాతాలకు కూటమి ప్రభుత్వం సొమ్ము జమచేసిందన్నారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన యువతకు, పెళ్లైనవారికి కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అందించాలన్న నిర్వాసితుల విజ్ఞప్తిని పరిలిస్తామని మంత్రివర్యులు చెప్పారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, ఐటిడిఏ పివో రాములు నాయక్, ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు, ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాస్, ఆర్టీసి జోనల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఆర్డిఓ ఎం.వి. రమణ, తహశీల్దారు అచ్యుత్, జనసేన జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, గడ్డమనుగు రవి కుమార్, చింతలపూడి జనసేన ఇంచార్జీ మేకా ఈశ్వరయ్య, దెందులూరు సమన్వయకర్త ఘంటసాల వెంకటలక్ష్మి, గోపాలపురం జనసేన ఇంచార్జీ దుడ్డిగర్ల సువర్ణ రాజు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్షం.. అపార నష్టం



అమరావతి : ఆరుగాలం కష్టమంతా వృధా అయింది. రాత్రింబవళ్లు పడిన శ్రమంతా నీటిపాలైంది. అకాల వర్షం అన్నదాతలకు అపార నష్టాన్ని మిగిల్చింది. వరణుడి ప్రకోపం.. రైతులకు తీరని శోకాన్ని కలిగించింది. తెలుగు రాష్ట్రాల్లో ఓవైపు భానుడి భగభగలతో ప్రజలు ఉక్కపోతకు గురవుతుంటే.. మరోవైపు ఈదురుగాలతో కూడిన వడగళ్ల వర్షాలు రైతుల్ని దెబ్బతీస్తున్నాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట పనికి రాకుండా పోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.నాగర్ కర్నూల్ జిల్లాలో మామిడి రైతులను అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బ తీశాయి. అచ్చంపేట మండలం లింగోటంలో మామిడి కాయలు రాలిపోయాయి. పంట చేతికొచ్చే సమయంలో కాయలన్నీ నేలరాలడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. మరోవైపు కోతకు వచ్చిన వరి నేలవాలగా, కళ్లాల్లో ఆరబోసిన వడ్లు తడిసి ముద్దయ్యాయి. అప్పులు చేసి పంటకు పెట్టుబడిగా పెడితే.. కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతన్నలు వాపోతున్నారు.వరంగల్, ములుగు, మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ జిల్లాల్లో అకాల వర్ష బీభత్సంతో ఊహించని నష్టం వాటిల్లింది. పంట మొత్తం వర్షార్పణమైంది. వరి, మామిడి, మొక్కజొన్న, మిర్చి పంటలు నీటిపాలయ్యాయి. కళ్లెదుటే ధాన్యం నీళ్లలో కొట్టుకుపోవడంతో కర్షకులు కన్నీటిపర్యంతమయ్యారు. సుమారు 21 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనాలు చేశారు. ఆరబోసిన ధాన్యం తడవడంతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.వికారాబాద్ జిల్లా పరిగిలో ఈదురు గాలులతో వర్షం బీభత్సం సృష్టించింది. పలు చోట్ల భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో జనాలు భయాందోళనకు గురయ్యారు. ఈదురు గాలుల ధాటికి పలు చోట్ల ఇళ్ల పైకప్పులు ఎగిరిపడ్డాయి.కర్నూలు జిల్లాలో పిడుగుపాట్లు కలకలం రేపాయి. ముగ్గురు మృతి చెందారు. వేరువేరు చోట్ల జరిగిన ఈ ప్రమాదాల్లో స్థానికంగా విషాదం నెలకొంది. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఇద్దరు.., ఆలూరు నియోజకవర్గంలో మరొకరు మృతి చెందారు.

# గోధుమలను ఇలా తెలివిగా నిల్వ చేస్తే మీ డబ్బులు కూడా ఆదా అయినట్టే..!



అమరావతి : గోధుమలను సురక్షితంగా నిల్వ చేయాలంటే మొదట వాటిని బాగా ఎండబెట్టాలి. సాధారణంగా పంట చేతికొచ్చిన తర్వాత వెంటనే నిల్వ చేసేందుకు ప్రయత్నిస్తే.. అవి ఇంకా తడి ఉన్న కారణంగా త్వరగా పాడవుతాయి. కనీసం మూడు నుంచి ఐదు రోజుల పాటు వీటిని సూర్యరశ్మిలో మితమైన ఎండలో ఆరనివ్వాలి. దాంతో గింజల్లోని తేమ పూర్తిగా ఆవిరైపోతుంది. తడి లేకుండా చేసిన గింజలే ఎక్కువ రోజులు నిల్వ ఉంటాయి.గోధుమల్లో ఉండే పాడైన గింజలను వేరు చేయడం చాలా ముఖ్యం. ఎలాంటి రంగు మారిన గింజలు అయినా, విరిగిపోయినవి అయినా లేదా ముడుచుకుపోయినవి అయినా ఉండకూడదు. ఎందుకంటే ఇవి మిగిలిన ఆరోగ్యమైన గింజలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. అలాంటి గింజలు నిల్వలో ఉన్న ఇతర ధాన్యాలకూ ముప్పుగా మారవచ్చు. అందువల్ల మంచి నాణ్యత గల గింజలనే ఎంచుకోవాలి.గోధుమలను నిల్వ చేయాలంటే పొట్టుతో పాటు ఉన్న గోధుమలను ఎంచుకోవడం ఉత్తమం. ఎందుకంటే ఆ పొట్టు గింజలకు సహజ రక్షణ కవచంలా పనిచేస్తుంది. ఇది పురుగుల దాడిని తగ్గించడమే కాకుండా గింజలలో పోషకాలు కూడా నిలిచి ఉండేలా చేస్తుంది. శుద్ధి చేసిన పిండితో పోలిస్తే.. ఇటువంటి సంపూర్ణ గింజలే నిల్వ ఉంచడానికి అనుకూలంగా ఉంటాయి.గోధుమల నిల్వలో తేమను నియంత్రించేందుకు కొన్ని సహాయక పదార్థాలను ఉపయోగించవచ్చు. ఉదాహరణకు కొద్దిగా పటికను గోధుమల మధ్య ఉంచితే అది తేమను పీల్చుకోవడంతో గింజలు పొడిగా ఉండగలుగుతాయి. అదే విధంగా పురుగులు వచ్చే అవకాశం తగ్గించేందుకు చాలా తక్కువ పరిమాణంలో బోరిక్ పౌడర్ కూడా కలపవచ్చు. ఈ బోరిక్ పౌడర్ పురుగుల జీర్ణ వ్యవస్థను దెబ్బతీసి వాటిని నివారించడంలో సహాయపడుతుంది.ఇది ఎంతగానో ఉపయోగపడినా.. బోరిక్ పౌడర్ మోతాదును నియంత్రించకపోతే అది ఆరోగ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉంటుంది. ప్రతి 50 కిలోల గోధుమలకు 1 లేదా 2 టేబుల్ స్పూన్ల పరిమాణంలో మాత్రమే ఈ పదార్థాలను కలపాలి. అంతకు మించి వాడితే వాటి అవశేషాలు వంటలలోకి చేరి శరీరానికి హానికరం కావచ్చు.గోధుమలను సరైన విధంగా ఎండబెట్టి, మోతాదులో తేమ నివారణ పదార్థాలు కలిపి, శుభ్రంగా నిల్వ ఉంచితే అవి నెలల తరబడి నాణ్యతను కోల్పోకుండా నిల్వ ఉంటాయి. మన ఆరోగ్యానికి మేలు కలిగించే గింజలు పాడవ్వకుండా ఉండేందుకు ఈ చిట్కాలు పాటించడం అవసరం. స్మార్ట్‌గా నిల్వ చేయడం ద్వారా ధాన్యాన్ని మాత్రమే కాకుండా మన ఖర్చును కూడా ఆదా చేసుకోవచ్చు.

# న్యాయం చెప్పే జడ్జి మాత్రమే కాదు.. సాయం చేసే మంచి మనిషి కూడా..



అమరావతి :ఆయన హైకోర్టు న్యాయమూర్తి పేరు రామకృష్ణ ప్రసాద్ ఈ నెల పద్నాలుగో తేదిన కుటుంబ సమేతంగా కారులో గుంటూరు వస్తున్నారు. ఆ సమయంలో ఏటూకూరు వద్ద ఒక గోవు రోడ్డు ప్రమాదానికి గుర్రై గాయాలతో బాధపడుతూ కనిపించింది. కారులో ప్రయాణిస్తున్న రామకృష్ణ ప్రసాద్ వెంటనే కారును ఆపి గోవు వద్దకు వెళ్లారు. గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఆవు ఎడమకాలు పూర్తిగా విరిగిపోయింది. వెంటనే ఆయన ట్రాఫిక్ కానిస్టేబుల్స్‌ను అప్రమత్తం చేశారు. ఆవును చికిత్స నిమిత్తం గుంటూరు వెటర్నరీ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. దీంతో కానిస్టేబుల్స్ హుటాహుటిన ఆవును గుంటూరులోని ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే పశువైద్యులకు ఈ సమాచారం తెలియడంతో అప్రమత్తమయ్యారు. ఆవుకు వైద్యం అందించారు. అయితే న్యాయమూర్తి తన పని అయిపోయిందని వెళ్లిపోలేదు. ఆసుపత్రిలో ఆవుకు ఏ విధంగా చికిత్స అందుతుందో చూసేందుకు ఆసుపత్రికి వచ్చారు. ఆసుపత్రి వైద్యులతో ఆవు పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.పశుసంవరక శాఖ జిల్లా అధికారి నరసింహరావు ఆధ్వర్యంలో ప్రముఖ సర్జన్ నాగేశ్వరావు ఆవు కాలుకు ఆపరేషన్ చేసి కృతిమ కాలు ఏర్పాటు చేసి అది కోలుకునేలా చికిత్స చేశారు. ఈ విషయం తెలుసుకున్న జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ ఆవుకు అందుతున్న వైద్యాన్ని పరిశీలించడమే కాకుండా ఆవు వద్దకు వెళ్లి ప్రత్యక్షంగా చూసి వెళ్లారు. ఆ తర్వాత ఆదివారం మరోసారి ఆసుపత్రికి వెళ్లారు. ప్రస్తుతం ఆవు ఇన్ పేషెంట్ వార్డులో చికిత్స పొందుతుంది. ఆవు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా కోలుకుంటున్నట్లు వైద్యులు చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఆవు వద్దకు వెళ్లి అరటి పండ్లు తినిపించి వెళ్లారు. న్యాయమూర్తి అంతలా ఆవు పట్ల ప్రేమను ప్రదర్శించడంతో వైద్యులు హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో ప్రయాణీకులు గాయపడితే వెంటనే స్పందించి ఆసుపత్రులకు తరలిస్తున్న రాజకీయ నేతల్ని చూస్తున్నాం. అయితే ఆవు గాయపడిన అంతే బాధ్యతగా స్పందించి వెంటనే ఆసుపత్రిక తరలించడమే కాకుండా వైద్యం అందుతున్న తీరుగా ప్రత్యక్షంగా పరిశీలించిన జస్టిస్ పట్ల పలువురు అభినందనలు కురిపిస్తున్నారు.

# ఏపీలో సీతమ్మకు ప్రత్యేకంగా ఆలయం ఉందని తెలుసా..! బాలిక రూపంలో పూజలు అందుకుంటున్న సీతమ్మ





అమరావతి :భారతీయులకు శ్రీరాముడు ఆదర్శప్రాయుడు. సీతా దేవి ఆయన ధర్మపత్నిగా పూజలందుకుంటుంది. రామ మందిరాలు, రామాలయాలలో శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు, ఆంజనేయ స్వామి పూజలందుకుంటూ కనిపిస్తుంటారు. తెలుగు రాష్ట్రాల్లో రామాలయం లేని వీధి ఉండదు అంటే అతిశయోక్తి కాదు. రామాలయంలో ఆదర్శ దంపతులైన సీతారాములతో పాటు లక్ష్మణుడు, హనుమంతుడు కూడా భక్తులతో పూజలను అందుకుంటారు. అయితే హనుమంతుడికి విడిగా ఆలయాలు కనిపిస్తాయి. కానీ ఒక్క సీతాదేవిని పూజించే ఆలయాలు మాత్రం ఉంటాయని ఊహించి ఉండరు కూడా.. అయితే ఆంధ్ర ప్రదేశ్ లో ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం వల్లూరు గ్రామంలో బాల సీత దేవికి ప్రత్యేకంగా విగ్రహం ఏర్పాటు చేసి దశాబ్దాలుగా పూజాదికాలు నిర్వహిస్తున్నారు. సీతాదేవికి ప్రత్యేకంగా ఐదు ప్రాంతాల్లో ఆలయాలు ఉన్నాయి. కేరళ రాష్ట్రంలో ని వయనాడ్ లో పచ్చని చెట్ల మధ్య ఆలయం ఉంది. దక్షిణ భారతదేశంలో సీతాదేవికి ఉన్న.. ఆలయంగా పేరుగాంచింది. శ్రీరాముడు ఆమెను అరణ్యంలో వదిలి రావాలని ఆదేశించిన తర్వాత ఆమె తన ఇద్దరు కుమార్తెలతో ఇక్కడే నివశించినట్లు పురాణం కథ. ఇక్కడ అగ్నిగుండం తో పాటు ఆమె స్నానం చేసిన చెరువు, ధ్యానం ప్రదేశం ఉన్నాయి. మరో ఆలయం ఉత్తరప్రదేశ్ లోని భదోహిలో ఉంది. ఇది వారణాసి కి సమీపంలో గంగానది ఒడ్డున ఉంది. రెండోసారి సీతను తన పవిత్రత నిరూపించుకోవాలని రాముడు ఆదేశించగా ఆమె భూమిలోకి ప్రవేశించిన ప్రాంతంగా ఈ చోటును భక్తులు భావిస్తుంటారు. బీహార్ లోని సీతామర్హి వద్ద సీతాదేవికి ప్రత్యేక ఆలయం ఉంది. ఈ ప్రాంతాన్ని సీత జన్మస్థలం గా కొలుస్తారు. ఉత్తరాఖండ్ లోని నైనిటాల్ లో , హర్యానాలోని కర్నాల్ నూ ఆమెకు ప్రత్యేక ఆలయాలు ఉన్నాయి.

సీతను లక్ష్మీ స్వరూపం ఆమె జనకమహారాజు యాగము చేసేందుకు భూమిని దున్నే సమయంలో నాగలి కి పట్టిన ఒక పెట్టెలో దొరికింది. ప్రస్తుతం నేపాల్ లో ఉన్న జనక్ పూర్ ఆమె జన్మస్థలం గా చెబుతారు.

బాల సీతకు ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేక పూజలు

అయోధ్యలో బాలరాముడు పూజలందుకుంటున్నాడు. మరి అయోనిజ అయిన సీతా దేవిని బాలిక రూపంలో కొలిచే ఆలయంను కొన్ని దశాబ్దాల క్రితమే నిర్మించారు. పాలరాతితో నిర్మలంగా కనిపించే ఆ బాల సీతకు నిత్యం పూజాదికాలు నిర్వహిస్తారు. అంతేకాదు సీతా దేవి సంపదకు, త్యాగానికి, సహనానికి, ధైర్యానికి, నిర్మలత్వానికి ప్రతీక ఆమెకు ప్రత్యేకంగా తూర్పు గోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలంలోని వడ్లూరులో వ్రతం ఆచరిస్తారు. సీతాదేవి పాదాలు సైతం ఇక్కడ ఉన్నాయని స్థానికులు చెబుతారు. ప్రస్తుత అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ భార్య ఉషా చిలుకూరి పూర్వికులు ఈ ఆలయానికి స్థలం ఇచ్చారు.

# శివయ్య భక్తులకు గుడ్ న్యూస్.. ఐదేళ్ల తర్వాత కైలాస మానస సరోవర యాత్ర ప్రారంభం.. ఎప్పటి నుంచి అంటే..



అమరావతి : కరోనావైరస్ ప్రపంచవ్యాప్తంగా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది. దీని కారణంగా అనేక కార్యక్రమాలు నిలిచిపోయాయి. ఒకానొక సమయంలో మానవుల మధ్య సంబంధాలు కూడా నిలిచిపోయాయి. ఆ సమయంలో కైలాస మానస సరోవర యాత్ర కూడా ఆగిపోయింది. దాదాపు ఐదు సంవత్సరాలుగా నిలిచిపోయిన కైలాస మానసరోవర యాత్ర జూన్ 30 నుంచి తిరిగి ప్రారంభమవుతుందని అధికారిక సమాచారం అందింది. ఈ యాత్రకు సంబంధించి ఉత్తరాఖండ్ ప్రభుత్వం, భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సోమవారం న్యూఢిల్లీలో ఒక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యాత్రను తిరిగి ప్రారంభించే అంశంపై చర్చించారు.కైలాష్ మానసరోవర్ యాత్ర ఉత్తరాఖండ్‌లోని పిథోరగఢ్ జిల్లాలో 17,000 అడుగుల ఎత్తులో ఉన్న లిపులేఖ్ కనుమ గుండా వెళుతుంది. హిందూ విశ్వాసాల ప్రకారం కైలాస పర్వతం శివుని నివాసం. కైలాస శిఖర ప్రదక్షిణ చేసి మానస సరోవరంలో స్నానం చేయడం వల్ల మోక్షం లభిస్తుందని నమ్ముతారు. ప్రతి సంవత్సరం నిర్వహించబడే ఈ తీర్థయాత్ర జూఎ×ణ-19 మహమ్మారి కారణంగా 2020 లో వాయిదా పడింది. అప్పటి నుంచి మళ్లీ ఈ యాత్ర జరగలేదు. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కృషి కారణంగా ఈ సంవత్సరం కైలాస మానస సరోవర యాత్ర మళ్లీ నిర్వహించనున్నట్లు తెలిపింది.ఈ యాత్ర జూన్ 30న ఢిల్లీ నుంచి ప్రారంభమవుతుంది, ఒక్కొక్క బృందంలో 50 మంది చొప్పున ఐదు గ్రూపులుగా.. మొత్తం 250 మంది భక్తులు ఈ కైలాస మానస సరోవర యాత్రలో పాల్గొంటారు. కైలాస మానస సరోవర యాత్రలోని మొదటి బృందం జూలై 10న లిపులేఖ్ పాస్ ద్వారా చైనాలోకి ప్రవేశిస్తుంది. చివరి బృందం ఆగస్టు 22న చైనా నుంచి భారతదేశానికి బయలు దేరుతుంది.ప్రతి బృందం ఢిల్లీ నుంచి బయలుదేరి ఉత్తరాఖం డ్‌లోని చంపావత్ జిల్లాలోని తనకాపురలో ఒక రాత్రి, పిథోరగఢ్ జిల్లాలోని ధార్చులాలో ఒక రాత్రి, గుంజిలో రెండు రాత్రులు, నభిడాంగ్‌లో రెండు రాత్రులు బస చేసి చైనాలోని తక్లాకోట్‌లోకి ప్రవేశించాల్సి ఉంటుంది.కైలాస మానస సరోవర యాత్ర తర్వాత ప్రయాణికులు తిరుగు ప్రయాణంలో చైనా నుంచి బయలుదేరి పిథోరగఢ్ జిల్లాలోని బుండిలో ఒక రాత్రి, చౌకోరిలో ఒక రాత్రి , అల్మోరాలో ఒక రాత్రి బస చేసి దేశ రాజధాని ఢిల్లీ చేరుకుంటారు. ఈ విధంగా ప్రతి బృందం మొత్తం 22 రోజులు ప్రయాణిస్తుంది. కైలాస మానస సరోవర యాత్రకు వెళ్లే అన్ని యాత్రికులకు ఆరోగ్య పరీక్షలు మొదట ఢిల్లీలో .. తరువాత గుంజిలో నిర్వహించనున్నారు.నిపుణుల సహాయంతో ప్రయాణ సమయంలో శక్తిని అందించే, జీర్ణం కావడానికి సులభమైన ఆహారం అందిస్తారు. ఎత్తైన ప్రాంతాలలో ప్రయాణీకులకు ఎటువంటి సమస్యలు ఎదురుకాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. ప్రయాణంలో, వృద్ధులు, యువత, మహిళల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఆహారాన్ని అందించనున్నారు. నిపుణుల సలహా తీసుకున్న తర్వాత కార్పొరేషన్ కుమావోని, సరిహద్దు ప్రాంతాల లో తయారుచేసిన స్థానిక ఆహార పదార్థాలను ఎత్తైన ప్రదేశా లలో ప్రయాణికులకు అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

# మాజీ ఇంటెలిజెన్స్ ఛీఫ్ పీఎస్సార్ ఆంజనేయులు అరెస్ట్-జత్వానీ వేధింపుల కేసులో..!



అమరావతి: గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ముంబైకి చెందిన నటి కాదంబరీ జెత్వానీపై వేధింపులకు పాల్పడిన వ్యవహారంలో మాజీ ఇంటెలిజెన్స్ ఛీఫ్, సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులు అరెస్టు అయ్యారు. ఏపీ సీఐడీ అధికారులు ఇవాళ ఉదయం హైదరాబాద్ లో పీఎస్సార్ ఆంజనేయుల్ని అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఆయన్ను విజయవాడకు తీసుకొచ్చి ప్రాధమిక విచారణ తర్వాత కోర్టులో హాజరుపర్చే అవకాశం ఉంది.వైసీపీ సర్కార్ అధికారంలోకి రాగానే సీనియర్ ఐపీఎస్ అధికారి అయిన పీఎస్సార్ ఆంజనేయులుకు ఇంటెలిజెన్స్ ఛీఫ్ పదవి దక్కింది. ఆ తర్వాత ఏపీపీఎస్సీ సెక్రటరీగా కూడా అదనపు బాధ్యతల్లో పనిచేశారు. ఆ సమయంలో ముంబైకి చెందిన ఓ పారిశ్రామికవేత్త కోసం ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో నటి కాదంబరీ జెత్వానీపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని ముగ్గురు ఐపీఎస్ లపై ఆరోపణలు ఉన్నాయి. వీరిలో పీఎస్సార్ ఆంజనేయులు పాత్ర కీలకంగా మారింది.పీఎస్సార్ ఆంజనేయులు మరో ఇద్దరు ఐపీఎస్ లు విశాల్ గున్నీ, కాంతి రాణా టాటా సాయంతో కాదంబరీ జెత్వానీపై తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు పాల్పడే కుట్రకు తెరలేపారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై నటి జెత్వానీ ఇచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు జరుపుతున్న సీఐడీ అధికారులు ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్ ల సస్పెన్షన్ కు సిఫార్సు చేయడంతో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసంది. అయితే ఈ కుట్రలో కీలకమైన పీఎస్సార్ ఆంజనేయుల్ని అరెస్టు చేయకుండా వదిలేయడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దీంతో సీఐడీ పీఎస్సార్ ను హైదరాబాద్ లో అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.

# దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ



హైదరాబాద్:తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పాలుపంచుకుంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపార వేత్తలు, పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశమైంది. వివిధ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వారితో చర్చించింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్?పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ, జపాన్‌ల మధ్య ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దామనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.ప్రభుత్వం అనుసరిస్తున్న స్థిరమైన విధానాలు, సులభతర పారిశ్రామిక విధానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. 'హైదరాబాద్‌కు రండి.. మీ ఉత్పత్తులు తయారు చేయండి.. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేసేందుకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకొండి..' అని జపాన్ కంపెనీలను సీఎం తెలంగాణకు ఆహ్వానించారు.తెలంగాణకు జపాన్ మధ్య చక్కటి సంబంధాలున్నాయని, ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణతో పాటు ఒసాకా, ప్రపంచంతో కలిసికట్టుగా అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఐటీ, బయో టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపు సాధించిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వీటితో పాటు ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్?టైల్స్?రంగాల పరిశ్రమలకు ఉన్న అనుకూలతలను వివరించారు.హైదరాబాద్ లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తున్నామని, ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీపై ఈ సిటీ ఆధారపడుతుందన్నారు. జపాన్‌కు చెందిన మారుబెని కార్పొరేషన్‌తో ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్లతో పాటు ఆర్ఆర్ఆర్కు ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మధ్య ఉన్న జోన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉందన్నారు.ఎగుమతులకు వీలుగా సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్ట్ ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మూసీ పునరుజ్జీవనంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధి చేసేందుకు టోక్యో, ఒసాకా నగరాలను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అన్నారు.నైపుణ్యాల శిక్షణతో పాటు నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేశామని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. ఈ యూనివర్సిటీ రాష్ట్రంలో ఉపాధి, వ్యాపార అవకాశాలను రెట్టింపు చేస్తుందన్నారు.

# కొత్త పాత్రలో విజయసాయిరెడ్డి..!



అమరావతి: ఏపీలో వైసీపీ హయాంలో ఓ వెలుగు వెలిగిన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తాజాగా రాజకీయాలు వదిలేసి వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించారు. అయితే ఇప్పటికీ రాజకీయాల్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఎంపీ పదవి వదిలేశాక పూర్తిగా సైలెంట్ అయిపోతారని భావించిన సాయిరెడ్డి.. వైసీపీని టార్గెట్ చేయడం మొదలుపెట్టడంతో ఇప్పుడు ఆయనకు కౌంటర్లు కూడా మొదలయ్యాయి. దీంతో ఆయన తిరిగి స్పందిస్తున్నారు.వైసీపీ హయాంలో చోటు చేసుకున్న మద్యం కుంభకోణంలో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న రాజ్ కెసిరెడ్డిని పోలీసులు తాజాగా గోవా నుంచి వస్తుండగా అరెస్టు చేశారు. ఆయన్ను ఇవాళ కోర్టులో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాజ్ కసిర్డికి ఉచ్చు బిగించేందుకు సహకరిస్తున్న విజయసాయిరెడ్డిపై ఆయన మండిపడుతున్నారు. మద్యం కుంభకోణంలో కర్త, కర్మ, క్రియ రాజ్ కెసిరెడ్డేనంటూ గతంలో సాయిరెడ్డి చేసిన వ్యాఖ్యల ఆధారంగా సిట్ ఆయన్ను సాక్షిగా పిలిపించి విచారణ జరిపింది. ఇందులో సాయిరెడ్డి ఇచ్చిన వివరాల ఆధారంగా కెసిరెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు.ఈ లోపు సాయిరెడ్డి కామెంట్స్ పై స్పందిస్తూ ఆడియో విడుదల చేసిన కెసిరెడ్డి విజయసాయిరెడ్డిని బట్టేబాజ్ అన్నారు. తన కేసు వ్యవహారం తేలగానే సాయిరెడ్డి అక్రమాల్ని బయటపెడతానంటూ ప్రకటించారు. కానీ ఆలోపే ఆయన అరెస్టు అయ్యారు. దీంతో సాయిరెడ్డి ఇవాళ స్పందించారు. ఏపీ లిక్కర్ స్కామ్ లో తన పాత్ర విజిల్ బ్లోయర్ అంటూ సాయిరెడ్డి ఇవాళ ట్వీట్ చేశారు. తప్పించుకునేందుకే దొరికిన దొంగలు, దొరకని దొంగలు నా పేరుని లాగుతున్నారంటూ కెసిరెడ్డిపై సాయిరెడ్డి ఫైర్ అయ్యారు.ఏపీ లిక్కర్ స్కామ్ లో నా పాత్ర విజిల్ బ్లోయర్. తప్పించుకునేందుకే దొరికిన దొంగలు, దొరకని దొంగలు నా పేరుని లాగుతున్నారు. ఏ రూపాయి నేను ముట్టలేదు. లిక్కర్ దొంగల బట్టలు సగమే విప్పారు. వారి మిగతా బట్టలు విప్పేందుకు నేను పూర్తిగా సహకరిస్తాను.తాను ఏ రూపాయి ముట్టలేదని, లిక్కర్ దొంగల బట్టలు సగమే విప్పారని, వారి మిగతా బట్టలు విప్పేందుకు తాను పూర్తిగా సహకరిస్తానన్నారు. తద్వారా మద్యం కుంభకోణంలో మిగతా వివరాలు బయటపెడతానంటూ పరోక్ష హెచ్చరికలు చేశారు. ఇప్పటికే రాజ్ కెసిరెడ్డిని విచారించడం ద్వారా వైసీపీ పెద్దల పాత్రను బయటికి లాగేందుకు సీఐడీ ప్రయత్నిస్తున్న నేపథ్యంలో సాయిరెడ్డి కామెంట్స్ ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సాయిరెడ్డి నోరు విప్పితే వైసీపీ కీలక నేత, ఆయన కుమారుడు బుక్కయ్యే అవకాశాలున్నాయన్న చర్చ జరుగుతోంది.

# సొంత పార్టీపై కీలక వ్యాఖ్యలు చేసిన సజ్జల రామకృష్ణారెడ్డి



అమరావతి:గత వైసీపీ ప్రభుత్వంలో సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన తనయుడు పాత్ర ఎంతో ఉందని చెప్పడంలో ఎటువంటి అనుమానం లేదు. జగన్ కన్నా సజ్జల రామకృష్ణారెడ్డినే ఎక్కువగా ఫోకస్ అయ్యారు. సంబంధిత మంత్రుల తరపున కూడా సజ్జలనే స్పందించారు. దీంతో ఆయన్ను సకల శాఖ మంత్రిగా కూడా పిలిచేవారు. ఇక సజ్జల రామకృష్ణారెడ్డి తనయుడు సజ్జల భార్గవ్ సైతం గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించారు.సజ్జల భార్గవ్ వైసీపీ సోషల్ మీడియా బాధ్యతలను నిర్వర్తించారు.గత ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాభవం వెనుక వీరిద్దరి పాత్ర కూడా ఉందని సొంత పార్టీ నేతలు విమర్శలు గుప్పించారు. జగన్‌ను కలవాలంటే నాడు సజ్జల వ్యవహరించిన తీరు పైన పలువురు మాజీ ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌ని కలిసే అవకాశం ఇవ్వలేదని సజ్జలపై ఆరోపణలు చేశారు. కొంతమంది అయితే సజ్జల వల్లే పార్టీ ఓడిపోయిందని వ్యాఖ్యానించారు. పార్టీ నేతలు.. సాధారణ జనంతో జగన్ దూరంగా ఉండటం కూడా వాస్తవాలు తెలుసుకోకుండా ఓటమికి కారణమయ్యాయని పలువురు నేతలు తెలిపారు. వైసీపీ రాజ్యసభ సభ్యుడైన విజయసాయి రెడ్డి సైతం సజ్జల తీరు కారణంగానే పార్టీకి రాజీనామా చేశారనే చర్చ సాగింది.ఇటువంటి సమయంలో సజ్జల రామకృష్ణారెడ్డి సొంత పార్టీపై కీలక వ్యాఖ్యలు చేశారు.ఆయన మాట్లాడుతూ..ఐదు కోట్ల మందిని నేరుగా టచ్ చేసింది ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే. ప్రతి గడపకూ వెళ్లి సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అన్ని వర్గాలను ముందుకు నడిపించింది వైయస్ జగన్ ప్రభుత్వం. సమాజం అంటే అందరికీ సమాన అవకాశాలు కల్పించాలి అనే విధంగా వైయస్ జగన్ పాలన కొనసాగించారు. కలలు కనడం కాదు దానిని ఆచరణలోకి తీసుకురావాలని ఒక్క జగన్ మాత్రమే అసమానతలు ఉన్న సమాజాన్ని ఐదేళ్లలో దానిని సమాన స్థాయికి తీసుకొచ్చారు. పేదలు, ఎస్సీలు, మైనార్టీలు వీరిని ఎలా పేదరికం నుంచి బయటికి తీసుకురావాలని ఆలోచించి అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని అమలుచేసి నిరూపించిన ఘనత జగన్‌ది. ఒక సంస్కర్తలా అణగారిని వర్గాలను చేయి అందించి పైకి తీసుకొచ్చారు.మొక్కవోని దీక్ష, నిబద్ధత వల్లే ఇది సాధ్యమవుతుంది. అవన్నీ జగన్‌లో మనం చూశాం. మన పార్టీ పేదల పక్షం అని గుండెమీద చెయి వేసుకుని చెప్పగలిగిన ధైర్యాన్నిచ్చారు. అదే కూటమి నాయకులు ఏడాది తిరగక ముందే బయటికి రాలేని పరిస్థితుల్లో ఉన్నారు. రెడ్ బుక్ పేరుతో అక్రమ కేసులు, వేధింపులకు గురిచేస్తూ పాలన సాగిస్తున్నారు. బరితెగింపు పాలన స్పష్టంగా కనిపిస్తుంది. ఏది ఏమైనా వైఎస్సార్‌సీపీ నమ్ముకున్న సిద్దాంతానికి కట్టుబడి ఉంది. వైఎస్సార్‌సీపీ డీఎన్ఏ పేదల పక్షపాతిగా ఇలాగే ఉంటుంది. జగన్ అన్నట్లు నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ, నా బడుగు బలహీన వర్గాలనేది ఈ పార్టీలో ఎప్పటికీ అదే ఉంటుంది. ఉన్నత విద్య, వైద్యం పేదవాడికి అందినప్పుడే నిజమైన అభివృద్ధి అని భావించి జగన్ పాలించారు. తమ ప్రభుత్వం చేసిన మంచి పనులే తమను మళ్లీ అధికారంలోకి తీసుకొస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# వినే తీరిక చంద్రబాబు గారికి లేదు- బుద్దా వెంకన్న షాకింగ్ కామెంట్స్



అమరావతి: ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు విశాఖపట్నంలో 60 ఎకరాల భూ కేటాయింపు వ్యవహారం రాజకీయరంగు పులుముకుంది. విశాఖ ఐటీ పార్క్‌లో 3.5 ఎకరాలు, కాపులుప్పాడ వద్ద 56.36 ఎకరాలను ప్రభుత్వం కేటాయించడం వెనుక అక్రమాలు చోటు చేసుకున్నాయని విజయవాడకు చెందిన లోక్‌సభ మాజీ సభ్యుడు కేశినేని నాని ఆరోపించారు.టాటా కన్సల్టెన్సీ సర్వీస్ కు భూమి కేటాయించడాన్ని ప్రశంసించారు నాని. ఇది- పలు ఐటీ దిగ్గజ కంపెనీల పెట్టుబడులను ఆకర్షించడానికి, వేల సంఖ్యలో ఉద్యోగాలను కల్పించడానికి, తద్వారా రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని వ్యాఖ్యానించారు. చంద్రబాబు దార్శనికతకు ఇది అద్దం పట్టిందని పేర్కొన్నారు.అదే సమయంలో ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు భూముల కేటాయింపు ప్రక్రియను కేశినేని తప్పుపట్టారు. అనేక అనుమానాలను వ్యక్తం చేశారు. ఈ సంస్థకు 60 ఎకరాల భూమి కేటాయింపుపై విధానంపై అనుమానాలు వ్యక్తమౌతోన్నాయని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు చంద్రబాబుకు లేఖ రాశారు. తన ఫేస్‌బుక్ అధికారిక అకౌంట్‌లో ఈ సమాచారాన్ని పోస్ట్ చేశారు. ఉర్సా క్లస్టర్స్ సంస్థ ఏర్పాటైన కొన్ని వారాలకే భారీ ఎత్తున భూమిని కేటాయించడం సహేతుకం కాదని అన్నారు. ఈ సంస్థకు ఎలాంటి అనుభవం లేకపోవడం, భారీ ప్రాజెక్టులను అమలు చేయడానికి తగిన నేపథ్యం లేకపోవడాన్ని ఆయన ఎత్తి చూపారు.సంస్థ డైరెక్టర్లలో ఒకరైన అబ్బూరి సతీష్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నికి అత్యంత సన్నిహితుడని, కాలేజీలో కలిసి చదువున్నారని నాని తెలిపారు. 21 సెంచరీ ఇన్వెస్టిమెంట్స్ అండ్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థలో భాగస్వామ్యులుగా ఉండేవారని గుర్తు చేశారు. ఆ సంస్థ ప్రజల నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసి మోసగించిందనే ఆరోపణలు ఉన్నాయని చెప్పారు.ఉర్సా క్లస్టర్స్‌కు భూ కేటాయింపుల వెనుక కేశినేని చిన్ని ప్రమేయం ఉందని నాని ఆరోపించారు. ఎంపీగా, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆయన తన పలుకుబడిని ఉపయోగించి ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారని అన్నారు. ఇసుక, ఫ్లై యాష్, గ్రావెల్ మైనింగ్, క్యాసినో, రియల్ ఎస్టేట్ మాఫియాల్లో చిన్ని ప్రమేయం ఉందని విమర్శించారు.దీనిపై విజయవాడకే చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న ఘటుగా రియాక్ట్ అయ్యారు. కేశినేని నాని చేసిన విమర్శలను తప్పుపట్టారు. కేశినేని చిన్నిపై ఆరోపణలు చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎదురుదాడికి దిగారు.ఎంపీ సీట్ ఇవ్వలేదనే కారణంతో మొదటి నుండి సొంత తమ్ముడిపై నాని ఏదో ఒక ఆరోపణలు చేస్తూనే ఉన్నాడని బుద్ధా వెంకన్న గుర్తు చేశారు. గతంలో సొంత తమ్ముడి భార్యపైనే కేసు పెట్టాడని విమర్శించారు. ఇప్పుడు చంద్రబాబు చేస్తోన్న రాష్ట్రాభిభివృద్ధికి నిలువునా అడ్డుపడుతున్నాడంటూ మండిపడ్డారు.కేశినేని శివనాథ్ (చిన్ని) ఇంజినీరింగ్ క్లాస్ మెట్ కంపెనీకి ల్యాండ్ ఇవ్వకూడదు అని నాని అడ్డుపడుతున్నాడని ధ్వజమెత్తారు. బ్యాంకులకు రుణాలు కట్టవలసి వస్తుందని, కార్మికులకు జీతాలు చెల్లించవలసి వస్తుందని ట్రావెల్స్ బోర్డు తిప్పేసి, కొన్ని వేల కోట్ల రూపాయలకు పంగనామం పెట్టిన కేశినేని ఇలాంటి నీతులు చెప్పడం సరికాదని ఎద్దేవా చేశారు.ఎవరెవరికి ఏం చెయ్యాలో, ఏ పరిశ్రమలను ఎలా తీసుకురావాలో చంద్రబాబుకు బాగా తెలుసునని బుద్ధా వెంకన్న అన్నారు. మధ్యలో నాని ఉపన్యాసాలు వినేంత తీరిక, ఆయనతో చెప్పించుకునేంత ఖర్మ చంద్రబాబు లేదని చెప్పారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి పక్కన చేరాడని ప్రజలు ఛీ కొట్టిన విషయాన్ని నాని మరచిపోయినట్టున్నాడని చురకలు అంటించారు. రాజకీయాలకు దూరమౌతున్నానని చెప్పి ఇప్పుడు మళ్లీ ఏం ఆశించి ఇలాంటి ట్వీట్లు పెడుతున్నావంటూ నిలదీశారు.

# Ex-Karnataka DGP Om Prakash's Wife Pallavi Alleges Top Cop 'Poisoned', Made Her 'Hostage' At Home

The wife of former Karnataka police chief Om Prakash, who has been detained following the retired officer's brutal murder at his Bengaluru residence, had accused him of poisoning her and claimed she was being held "hostage" in her own home, constantly monitored by his associates.As per an NDTV report, the messages which were sent by Pallavi to several WhatsApp groups she was part of, paint a troubling picture.Police personnel investigate after former Karnataka Director General of Police Om Prakash was found dead under mysterious circumstances at his residence in Bengaluru Sunday night April 20 2025 Police personnel investigate after former Karnataka Director General of Police Om Prakash was found dead under mysterious circumstances at his residence, in Bengaluru, Sunday night, April 20, 2025.Investigators have found that Pallavi was suffering from schizophrenia and other mental health conditions.Her son has also stated in his police complaint that she had been dealing with depression. As such, her claims are being treated with caution.In one message addressed to a group of IPS officers, Pallavi demanded urgent action against her husband, a 1981-batch IPS officer, insisting that his revolver should be confiscated."I am a hostage. Always under surveillance by Om Prakash's agents wherever I go," she wrote.She alleged that the 68-year-old former police chief had been poisoning her."I've been asking him to live separately for years, but nothing changed. Whenever I'm on my own, the same food and water poisoning begins again."Pallavi also claimed that domestic help were instructed to contaminate her food, and that her daughter Kruthi was suffering too, which is why she could not "remain silent". Both Pallavi and Kruthi have now been detained, with police investigating whether Kruthi had any involvement in her father's murder.Pallavi further claimed that even food deliveries were being "adulterated" under her husband's instruc tions."Money makes everything so easy. Power corrupts and absolute power corrupts absolutely," she stated in one message."What should I do? My daughter is suffering. It started recently when she began to speak up," she added.In another message, she held Om Prakash accountable if anything were to happen to her or Kruthi, "no matter how natural or accidental it may appear".She said she had been trying to detox herself and her daughter using "ghee and lemon juice"."With God's grace, I've managed to detox myself every time," she wrote. She also appealed to other IPS officers to request the current Director General of Police to arrange alternative accommodation for her.Pallavi recounted a disturbing incident in which someone in a van allegedly released some form of powder as she was walking."I didn't realise it until much later when my whole upper body started burning," she said.She explained her reluctance to report these events earlier by saying, "You won't believe me. But the dark world operation is very, very different from our normal world."Om Prakash was found dead on Sunday evening, with multiple stab wounds. Investigators allege Pallavi tied him up and stabbed him to death.It has also come to light that this was not the first attack-months earlier, she had allegedly hit him on the head with a stone. Their son, Karthikesh, claimed his mother had been threatening his father for a week, prompting him to temporarily move to his sister's house.However, Kruthi went there and persuaded him to return. He came back the day of the murder, and a new altercation reportedly broke out soon after.In his complaint, which led to the FIR, Karthikesh said: "My mother, Pallavi, had been threatening to kill my father, Om Prakash (Retired DGP and IGP), for the past week. Because of these threats, my



father had gone to stay at my aunt's residence, Ms Saritha Kumari. Two days ago, my younger sister Kruthi went there and pressured him to return home. She brought him back against his will."Karthikesh said he wasn't home at the time of the incident, and was informed by a neighbour that his father was lying downstairs."I rushed home around 5:45 pm and found police officers and local residents present. My father was lying in a pool of blood with injuries to his head and body. A broken bottle and a knife were found nearby. He was taken to St John's Hospital. My mother and sister have both been struggling with depression and often quarrelled with my father. I firmly believe they were involved in his murder," he stated.

# Work To Continue Until April 30; Check Alternative Foot Overbridges



According to a mid-day report, the Western Railway has started urgent repair work on the Mahim South foot overbridge, which is under the Brihanmumbai Municipal Corporation's (BMC) jurisdiction. This decision comes after the discovery of cracked precast RCC slabs and severely corroded supporting beams, posing safety risks to commuters.To minimise inconvenience for passengers, two alternate foot overbridges at the north end of Mahim station remain accessible, allowing safe movement between the station and both the eastern and western sides.A spokesperson for the Western Railway stated in the same report, "In the interest of passenger safety, the replacement work is essential. The repair work began on April 16 and is expected to be completed by April 30."The bridge, spanning a total length of 40 meters and a width of four meters, has seen significant progress. The damaged precast RCC slabs have been dismantled, and 20 meters of corroded supporting beams have already been replaced. Currently, the laying of chequered plates is in progress, ensuring a safer and sturdier structure.The completion of this repair work is critical to maintaining the bridge's safety and providing commuters with a secure passage. The Western Railway has urged passengers to use the alternate foot overbridges while work continues and has assured that all efforts are being made to complete the repairs within the scheduled timeframe.

# Actress Shubhangi Atre's Ex-Husband Piyush Poorey Passes Away After Battle With Liver Cirrhosis



Piyush Poorey, ex-husband of television actress Shubhangi Atre, passed away after a prolonged battle with liver cirrhosis.Piyush, a digital marketing professional, had reportedly been unwell for some time. Confirming the news to The Times of India, Shubhangi said, "Your thoughtfulness during this time means a great deal to me. I request you to give me some time to talk about this." Though the two were no longer in contact, a close source shared that Shubhangi is grieving the loss. "She is mourning. She resumed shooting for Bhabiji Ghar Par Hain on Sunday," the source added.Best known for her role as Angoori Bhabi in the hit sitcom Bhabiji Ghar Par Hain, Shubhangi had married Piyush in 2003 in Indore and were married for over two decades. They had a daughter, Ashi, in 2006. The couple legally finalized their divorce on February 5, 2025, having already lived separately for nearly a year prior. Ashi is currently pursuing her education in the United States.In an earlier interview with the Bombay Times, Shubhangi candidly spoke about the emotional challenges of the separation. "It was painful. I was fully invested in the relationship. Over time, Piyush and I developed irreconcilable differences," she said. Reflecting on her life after the divorce, she added, "Now that I'm out of that marriage, I feel a sense of peace, as if a heavy burden has been lifted. I want to focus on my daughter and provide her with a happy and secure environment." Who Is Actress Shubhangi Atre? Shubhangi Atre made her television acting debut in Kasautii Zindagii Kay, starring Ektaa Kapoor. She then starred in Kasturi, another of Ektaa's productions. She has starred in several other shows over the years, such as Do Hanson Ka Jodaa, Havan, and Chidiya Ghar, but her most well-known role is still in Bhabiji Ghar Par Hain, one of the longest-running Indian television series.

# BJP MP Bansuri Swaraj Attacks Congress With "National Herald Ki Loot" Bag




Arriving at the Parliament for discussions on the 'One Nation, One Election', BJP MP Bansuri Swaraj made headlines with her bag displaying "National Herald Ki Loot."Bansuri Swaraj accused Congress of exploiting media institutions in the scandal surrounding the National Herald, labeling it an unprecedented corruption within the fourth pillar of democracy. Highlighting the Enforcement Directorate's chargesheet, she asserted it revealed the Congress party's alleged manipulation of public-serving institutions for personal benefit.Swaraj argued that this practice of turning public trusts into private assets, under the pretext of serving the community, called for a serious accountability of the Congress leadership.The National Herald case traces back to the newspaper founded in 1938 by Jawaharlal Nehru and other freedom fighters, intended as a voice for the liberal views within the Indian National Congress.Managed by Associated Journals Limited, it became an important platform for the Congress post-Independence, including Hindi and Urdu editions. However, financial troubles led to its shutdown in 2008, with debts mounting over Rs 90 crore. The case took a controversial turn in 2012 when BJP leader Subramanian Swamy accused Congress leaders of fraud and breach of trust in acquiring Associated Journals Limited, alleging a malicious takeover by Young Indian Ltd.In a recent development, the Enforc ement Directorate (ED) has charged Congress leaders Sonia Gandhi and Rahul Gandhi, among others, with laundering Rs 988 crore.

# Pope Francis Dies at 88: A Legacy of Reform and Inclusion

The Vatican shared the news on Monday that Pope Francis, the esteemed leader of the Roman Catholic Church, has passed away at 88 following a lengthy illness. His tenure, notable for being the inaugural Latin American pope, began in 2013 after Benedict XVI's resignation. Throughout his papacy spanning 12 years, he encountered numerous health challenges, leading to frequent hospital visits towards the end of his leadership.Jorge Mario Bergoglio, hailing from Argentina, broke new ground as the first pope from the Americas. Assuming the papal role at 76, he swiftly embarked on significant reforms and initiatives. His leadership saw the restructuring of the Vatican's administration, the issuance of four key teaching documents, extensive global travels comprising 47 international trips to over 65 nations, and the canonization of more than 900 saints, marking a profound period of change and outreach within the Church.Pope Francis's legacy is marked by his efforts to modernize the Church and make it more inclusive. He was instrumental in encouraging the clergy to bless same-sex unions under certain conditions, a move seen as progressive within the Church's traditional framework. Furthermore, his tenure was distinguished by the unprecedented appointment of women to high-ranking Vatican positions, signifying a shift towards gender inclusivity within the Church's hierarchy.His approach to leadership was further evidenced by his convening of five significant Vatican summits. These meetings brought together Catholic bishops from around the world to deliberate on controversial topics such as the ordination of women and potential reforms to the Church's teachings on sexuality. Through these summits, Francis sought to foster dialogue and reconsideration of long-standing Church doctrines in light of contemporary societal values.Pope Francis's papacy was characterized by a series of ambitious moves aimed at rejuvenating the Church's connection with the modern world. He managed to leave an indelible mark through extensive international diplomacy, progressive policy adjustments, and an overarching emphasis on compassion and inclusivity. His forward-thinking decisions underscored a commitment to addressing the needs and concerns of a changing global congregation.In conclusion, Pope Francis's tenure was a time of considerable transformation for the Roman Catholic Church. His efforts to bring the Church into a new era were marked by significant policy shifts, extensive global outreach, and an unwavering dedication to social justice issues. His legacy will be remembered for its profound impact on the Church's direction in the 21st century.




# Amidst Visa Crackdown, Indian Students With Small Cases Are Scared!




It is already known that the Donald Trump administration in the United States has started to crack down on the visa issue and policy, and also the subsequent measures that are taken to drive out the legal immigration population.In this context, the latest developments have been suggesting that the author authorities have been a strict to watch when it comes to filtering immigrants on visas.Even small reasons like traffic case violations, speeding tickets, and domestic assault cases are being used to terminate the visas to the public. This has resulted in a state of panic amongst the Indian community that has been staying in the United States.Since March 2025, many international students in the U.S., especially from India, have had their visas suddenly cancelled due to small offenses like traffic violations or expired car papers. Over 1,000 students have been affected, with around half of them being Indian.Most were not warned in advance and were ordered to leave the country immediately. Legal experts say this is unfair because the students didn’t get a chance to defend themselves. The U.S. government hasn’t clearly explained why this is happening.This situation has caused fear among students, with many now avoiding public places. Colleges and support groups are asking the government to set clearer rules and protect the rights of international students.If this situation continues, then we could expect more visa, cancellations and related activities in the United States in the days to follow. These really are challenging and tricky conditions for the Indian population.

# 'Sharbat jihad' Remarks: Will Take Down Videos, Social Media Posts, Ramdev Tells Delhi HC



Yoga guru Ramdev on Tuesday assured the Delhi High Court that he will immediately remove videos and social media posts relating to his purported "sharbat jihad" remarks on Hamdard's Rooh Afza. His statement came shortly after the court observed that the remarks shook its conscience and were indefensible.The counsel for Hamdard apprised the court that recently, while promoting Patanjali's 'gulab sharbat', Ramdev claimed that the money earned from Hamdard's Rooh Afza was used to build madrasas and mosques. Ramdev defended his remarks, saying he did not name any brand or community.Justice Amit Bansal, who was hearing the plea by Hamdard National Foundation India against Ramdev's Patanjali Foods Ltd., said, "It shocks the conscience of the court. It is indefensible. You (counsel for Ramdev) take instructions from your client otherwise there will be a strong order." Senior advocates Mukul Rohatgi and Sandeep Sethi, representing Hamdard, said the case goes beyond disparagement and it was a case of creating "communal divide"."This amounts to hate speech. He says it is a sharbat jihad. He should carry on his business. Why is he troubling us?" Rohatgi said. When the case was again taken up after some time, Ramdev's counsel submitted that he would immediately take down all advertisements, in print or video format, and social media posts relating to his controversial remarks.The court took on record the statement of senior advocate Rajiv Nayar and asked Ramdev to file an affidavit within five days stating that he will not issue any such statements, advertisements or social media posts in future concerning competitors' products. The court listed the matter on May 1.

# Massive Land Grab Allegation Against TDP MP!



These days, land grab and financial allegations against politicians have become a part and parcel of Telugu state politics. In this context, one such land graph allegation has been made against sitting MP from Telugu Desam (Vijayawada constituency) Kesineni Chinni has become a talking point.The interesting thing here is that the allegation was made by another than Chinni’s elder brother Kesineni Nani, who was earlier with YSR Congress and later retired from politics after the disastrous 2024 election result.Nani has now stated that his brother is involved in a huge land scam using a benami company to grab lands in Vizag.in his elaborate letter to the chief minister of Andhra Pradesh, Chandrababu Naidu, Nani wrote “I am deeply concerned about another parallel land allotment of 60 acres to a newly floated company, Ursa Clusters Pvt Ltd, purportedly for setting up a data center project valued at ?5,728 crore. This includes 3.5 acres in the IT Park and a massive 56.36 acres at Kapuluppada.Sir, I would like to bring to your attention strong and credible indications that this is nothing but a benami and fraudulent scheme orchestrated by Vijayawada MP Kesineni Sivanath, using frontmen to gain control over prime public land for private profite ering.”Nani further added that Ursa Clusters Pvt Ltd was incorporated just weeks before the land allotment, with no past experience, no credible background, and no visible means to execute such a high-capacity project.One of the directors, Abburi Satish, is not only a longtime associate and engineering college classmate of the MP but also his former business partner in the infamous 21st Century Investments & Properties Pvt Ltd, a company that collected crores from the public and closed down after cheating many innocent buyers.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM










# ఓర్నీ.. అన్నీ మీవేనా రా అయ్యా..!



ఐపీఎల్ 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ ఆధిపత్యం కొనసాగుతోంది. ఆరో విజయాన్ని ఖాతాలో వేసుకున్న గుజరాత్ టైటాన్స్.. పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 39 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో గుజరాత్ అన్ని విభాగాల్లో ఆధిపత్యం అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 198 పరుగులు చేసింది. శుభ్‌మన్ గిల్(55 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 90), సాయి సుదర్శన్(36 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 52) హాఫ్ సెంచరీలతో రాణించగా.. జోస్ బట్లర్(23 బంతుల్లో 8 ఫోర్లతో 41 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు.అనంతరం కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 159 పరుగులే చేసింది. అజింక్యా రహానే(36 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 50) మినహా అంతా విఫలమయ్యారు. గుజరాత్ బౌలర్లలో మహమ్మద్ సిరాజ్, ఇషాంత్ శర్మ, వాషింగ్టన్ సుందర్, సాయి కిషోర్ తలో వికెట్ తీయగా.. ప్రసిధ్ కృష్ణ, రషీద్ ఖాన్ రెండేసి వికెట్లు పడగొట్టారు.

**ఆరెంజ్, పర్పుల్ క్యాప్ కూడా..**

టేబుల్ టాపర్‌గా కొనసాగుతున్న గుజరాత్ టైటాన్స్.. ఈ సీజన్‌లో 6 విజయాలు నమోదు చేసిన తొలి జట్టుగా నిలిచింది. గుజరాత్ టైటాన్స్‌కే చెందిన సాయి సుదర్శన్ ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు. 8 మ్యాచ్‌ల్లో అతను 52.13 సగటు 152.18 స్ట్రైక్‌రేట్‌తో 417 పరుగులు చేశాడు. ఇందులో 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. బౌలర్ల జాబితాలో ప్రసిధ్ కృష్ణ 16 వికెట్లతో పర్పుల్ క్యాప్ హోల్డర్‌గా కొనసాగుతున్నాడు. అతను 8 మ్యాచ్‌ల్లో 14.12 యావరేజ్..7.29 ఎకానమీతో 16 వికెట్లు పడగొట్టాడు. అత్యుత్తమ ప్రదర్శన 4/41.

**బెస్ట్ కెప్టెన్‌గా గిల్..**

శుభ్‌మన్ గిల్..ఈ సీజన్‌తో అత్యుత్తమ కెప్టెన్సీ గణంకాలు నమోదు చేశాడు. కెప్టెన్‌గా అత్యధిక విజయాలు సాధించి.. టేబుల్ టాపర్‌గా నిలిపాడు. కెప్టెన్‌గా అత్యధిక పరుగులు చేశాడు. డిఫెండింగ్ ఛాంపియన్స్ కేకేఆర్‌తో మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. ఐపీఎల్ 2022 సీజన్ నుంచి అత్యధిక విన్నింగ్ పర్సంటేజ్ కలిగిన జట్టుగా గుజరాత్ టైటాన్స్ నిలిచింది. ఈ జాబితాలో గుజరాత్‌తో పాటు లక్నో, ఆర్‌సీబీ, కేకేఆర్ ఉన్నాయి.

## సరిగ్గా ఆడకున్నా గెలిచాం.. ఎమోషన్స్ కంట్రోల్ చేసుకోలేకపోయా: శుభ్‌మన్ గిల్

టీ20 ఫార్మాట్‌లో పర్‌ఫెక్ట్ గేమ్ ఆడలేమని గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. పొట్టి ఫార్మాట్‌లో తప్పులు జరగడం సహజమని అభిప్రాయపడ్డాడు. తప్పులు చేసినా విజయాలు సాధించాలని, ఆ విషయంలో తమ జట్టు మెరుగ్గానే ఉందని సంతోషం వ్యక్తం చేశాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 39 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. గుజరాత్‌కు ఇది ఆరో విజయం కావడంతో పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో నిలిచింది.ఈ మ్యాచ్ అనంతరం తమ విజయంపై స్పందించిన శుభ్‌మన్ గిల్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. వెంకటేశ్ అయ్యర్ వికెట్ అనంతరం.. భావోద్వేగాలను అదుపు చేసుకోలేకనే గట్టిగా సంబరాలు చేసుకున్నానని చెప్పాడు.'వరుసగా రెండు మ్యాచ్‌లు గెలవడం చాలా సంతోషంగా ఉంది. ఈ రెండు మ్యాచ్‌లే పాయింట్స్ టేబుల్‌లో మా స్థానాన్ని నిర్ణయిస్తుందని మేం చర్చించుకున్నాం. వరుసగా ఈ రెండు మ్యాచ్‌లు గెలవడం సంతోషంగా ఉంది. మేం మా అత్యుత్తమ ప్రదర్శనను కొనసాగించాలనుకుంటున్నాం. మేం ఎప్పుడూ ఒక బ్యాటర్ చివరి వరకు క్రీజులో ఉండాలని మాట్లాడుకోలేదు. ఇలాంటి కండిషన్స్‌లో పరుగులు ఎలా చేయాలి? మ్యాచ్‌ను చివరి వరకు ఎలా తీసుకెళ్లాలి? అనే విషయాలు మాత్రమే చర్చించుకున్నాం. ఈ గేమ్‌లో మేం చాలా ముందున్నాం. అయితే మ్యాచ్‌లో పైచేయి సాధించడం ఒక ఎత్తు అయితే.. మ్యాచ్‌ను ముగించడం మరో ఎత్తు.భావోద్వేగాలను అదుపు చేసుకోలేకనే వెంకటేశ్ అయ్యర్ వికెట్ అనంతరం గట్టిగా సంబరాలు చేసుకున్నాను. ఈ ఫార్మాట్‌లో పర్‌ఫెక్ట్ గేమ్ ఆడటం చాలా కష్టం. ఎంత బాగా ఆడినా.. తప్పులు జరుగుతూనే ఉంటాయి. ఈ రోజు కూడా మేం 10 పరుగులు తక్కువగా చేశాం. నేను క్రీజులో ఉంటే ఆ రన్స్ వచ్చేవి. బౌలింగ్‌లోనూ కొన్ని తప్పిదాలు జరిగాయి. కానీ తప్పిదాలు జరిగినా.. పర్‌ఫెక్ట్ గేమ్ ఆడకపోయినా విజయానికి బాటలు వేసుకోవాలి. ఆ విషయంలో మేం మెరుగ్గానే ఉన్నాం.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 198 పరుగులు చేసింది. శుభ్‌మన్ గిల్(55 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 90), సాయి సుదర్శన్(36 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 52) హాఫ్ సెంచరీలతో రాణించగా.. జోస్ బట్లర్(23 బంతుల్లో 8 ఫోర్లతో 41 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు.అనంతరం కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 159 పరుగులే చేసింది. అజింక్యా రహానే(36 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 50) మినహా అంతా విఫలమయ్యారు. గుజరాత్ బౌలర్లలో మహమ్మద్ సిరాజ్, ఇషాంత్ శర్మ, వాషింగ్టన్ సుందర్, సాయి కిషోర్ తలో వికెట్ తీయగా.. ప్రసిధ్ కృష్ణ, రషీద్ ఖాన్ రెండేసి వికెట్లు పడగొట్టారు.

# బాలీవుడ్ సంచలన క్రైమ్ థ్రిల్లర్‌లో కిసిక్ బ్యూటీ!



తెలుగమ్మాయి శ్రీలీల బాలీవుడ్ ప్రయాణం మొదలైన సంగతి తెలిసిందే. ఆషీకీ 3తో అమ్మడు హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగు పెడుతుంది. కిసిక్ బ్యూటీగా పాన్ ఇండియాలో సంచలనమైన తర్వాత వచ్చిన అవకాశం ఇది. దీంతో ఈ బ్యూటీఫుల్ లవ్ స్టోరీలో అమ్మడు ఎలా అలరిస్తుంది? అన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం సెట్స్ లో ఉండగానే అమ్మడు మరో బాలీవుడ్ ఛాన్స్ అందుకున్నట్లు తెలుస్తోంది.అయితే ఇది సంచలన వెబ్ సిరీస్ కావడం విశేషం. షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో రాజ్ అండ్ డీకే తెరకెక్కించిన ఫర్జీ ఎంత వెబ్ సిరీస్ ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. ఇందులో దొంగనోట్లు ముద్రించే వ్యక్తి పాత్రలో షాహిద్ నటన..ఆహార్యం ఎంతగానో అలరించింది. దీంతో ఇటీవలే ఈ సిరీస్ కు సీక్వెల్ గా పర్జీ 2ని కూడా ప్రకటించారు. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయి.డిసెంబర్ లో షూటింగ్ ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారు. దీనిలో భాగంగా షాహిద్ కి జోడీగా శ్రీలీలను పరిశీలిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. బాలీవుడ్ లో కొంత మంది యంగ్ భామలను ఇప్పటికే స్క్రీనింగ్ చేసినప్పటికీ వాళ్లకన్నా శ్రీలీల పర్ఫెక్ట్ గా ఆ రోల్ కి సూటవుతుందట. దీంతో ఆ పాత్రకు శ్రీలీల దాదాపు ఎంపిక ఖరారైనట్లేనని అంటున్నారు. మరి ఈ విషయాన్ని మేకర్స్ ధృవీకరించాలి.ఇప్పటి వరకూ రాజ్ అండ్ డీకే సౌత్ నుంచి సమంతకు పెద్ద పీట వేసారు. ఫ్యామిలీ మ్యాన్ 2 వెబ్ సిరీస్ లో అవకాశం ఇచ్చారు. అటుపై సీటాడెల్ లోనూ సమంతనే తీసుకున్నారు. కానీ ఫ్యామిలీ మ్యాన్ 3 లో ఛాన్స్ ఇవ్వలేదు. ప్రకటించిన సీటాడెల్ 2ని రద్దు చేసారు. కొత్తగా ఇప్పుడు రాజ్ అండ్ డీకే తమ వరల్డ్ లోకి శ్రీలీలను ఆహ్వానించడం ఇంట్రెస్టింగ్ గా మారింది. శ్రీలీల అక్కడా ప్రూవ్ చేసుకోగల్గితే రాజ్ అండ్ డీకే తో చాలా కాలం పాటు పనిచేసే అవకాశం ఉంటుంది. ఇంతవరకూ శ్రీలీల వెబ్ సిరీస్ ల్లోకి ఎంటర్ అవ్వని సంగతి తెలిసిందే.

# ఈసారి స్టైలిష్ లుక్కులో దివి గ్లామర్ డోస్



టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేకమైన ఫేమ్ తెచ్చుకున్న నటి దివి వద్యకు సోషల్ మీడియా ద్వారా మంచి ఫ్యాన్ బేస్ ఏర్పడింది. 'బిగ్‌బాస్' షో ద్వారా దగ్గరైన దివి, ఆ తర్వాత లంబసింగి లాంటి సినిమాల్లో చిన్నచిన్న పాత్రల్లో మెరిసింది. కానీ తను ఎంచుకునే ఫొటోషూట్స్ ద్వారా మాత్రం ఎప్పటికప్పుడు నెట్టింట్లో ట్రెండింగ్‌లో ఉండగలుగుతుంది.ఇటీవల దివి షేర్ చేసిన కొత్త ఫొటోషూట్ మాత్రం వేరే లెవెల్‌లో ఉండిపోయింది. లైట్ పింక్ శాటిన్ గౌన్‌లో ఆమె పోజులు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా హై స్లిట్ గౌన్‌లో ఆమె స్టెప్పులు, పోజులు ఆమెలోని ఫ్యాషన్ సెన్స్‌ను మరింత హైలైట్ చేశాయి. మ్యాచింగ్ ఈయరింగ్స్, కర్లీ హెయిర్ స్టైల్‌తో గ్లామర్‌కు మరో అర్థం చెప్పింది దివి.కెమెరా ముందుకొచ్చిన ప్రతి ఫ్రేమ్‌లో ఆమె నమ్మకంగా కనిపించడం, నటిగా ఆమె ఎదుగుతున్న పరిణతి స్పష్టంగా కనిపిస్తుంది. ఈ ఫోటోలు తీసిన ఫోటోగ్రాఫర్ కూడా చాలా క్రాఫ్ట్‌ఫుల్‌గా ప్రతి షాట్‌ను డిజైన్ చేశాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ ఫోటోలు ఇప్పటికే 25 వేలకి పైగా లైక్స్‌ను అందుకున్నాయి. అభిమానుల నుంచి బ్యూటిఫుల్, గోర్జియస్ అంటూ కామెంట్స్ వెల్లువెత్తుతున్నాయి.దివి తన క్యాప్షన్ "ఆంఖోం సే లీజియే" అనే లైన్‌తో అభిమానులను ఫోజ్‌ఫుల్ మూడ్‌లోకి తీసుకెళ్లింది. ప్రస్తుతం దివి ఒక థ్రిల్లర్ సినిమాతో పాటు కొన్ని కొత్త వెబ్ ప్రాజెక్ట్‌లో భాగమవుతోంది. తన ఫ్యాషన్, గ్లామర్, నటన అన్నింటినీ సమపాళ్లలో మిక్స్ చేస్తూ... తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంటోంది దివి వద్య. మరి ఈ తరహా స్టైల్ లో అమ్మడు ఎలాంటి అవకాశాలు అందుకుంటుందో చూడాలి.

# హైబ్రిడ్ పిల్లతో అందుకే అందరికీ ఇబ్బంది!



సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. తండేల్ లో సాయి పల్లవి నటించంతో? ఆమెతో కలిగిన అనుభవాన్ని చందు రివీల్ చేసాడు. ఆ సమయంలో కథ, పాత్రల విషయంలో సాయిపల్లవి రెయిజ్ చేసే డౌట్లు మామూలుగా ఉండవు..ఆమెతో ఎవరు సినిమా తీయాలన్నా? ఒప్పించాలన్నా వాళ్లకు చుక్కలు కనిపిస్తాయన్నారు.సాయి పల్లవిని ఒప్పించడం అంటే? ఏ డైరెక్టర్కి అయినా ఓ సవాల్ గానే ఉంటుందని తన అనుభవాన్ని చెప్పే ప్రయత్నం చేసారు. తాజాగా సాయి పల్లవి కథలను ఎలా ఎంచుకుంటుందో రివీల్ చేసింది.ఎలాటి పాత్రలోనైనా దాని లోతెంత అని చూస్తా. ఆ పాత్రలో బరువైన భావోద్వేగం ఉందా? లేదా? అన్నది ఎక్కువగా చూస్తా. దాని మీద నాలో నేనే విశ్లేషణ చేసుకుంటా. నటిస్తే ఎలా ఉంటుంది అన్నది మాత్రం సీరియస్ గా ఆలోచన చేస్తా.విజయం వస్తుందా? లేదా? అన్నది తర్వాత సంగతి ఆ పాత్ర ద్వారా ప్రేక్షకుల్లో ఎంత వరకూ గుర్తింపు వస్తుందన్నది చూసుకుంటా. ఎందుకంటే ప్రేక్షకులకు నిజాయితీగల కథలు మాత్రమే చెప్పాలి. ఏ పాత్ర పోషించినా అందులో భావోద్వేగానికి ప్రేకేక్షకులు కనెక్ట్ అవ్వాలి. అలా కనెక్ట్ కాలేనప్పుడు ఎంత గొప్ప పాత్ర పోషించినా అది వృధ్ధా ప్రయత్నమే అవుతుంది. అవార్డుల కన్నా ప్రేక్షకుల ప్రేమను గెలుచు కోవడం అన్నది గొప్ప విషయం.అవార్డుల గురించి ఎప్పుడు ఆలోచించను. ప్రేక్షకుల మెప్పు తర్వాత అవార్డులు వస్తే దాన్ని బోనస్ గా మాత్రమే భావిస్తాను. అలా అవార్డులకు రెండో ప్రాధాన్యత ఇస్తానని తెలిపింది. సాయిపల్లవి అందుకే తక్కువ సినిమాలు చేయగల్గింది. నటిగా తనకంటూ కొన్ని పరిమితులు విధించుకుని కొనసాగుతుంది. ప్రకటనల్లో కనిపించదు...గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుంది. కోట్లు ఇస్తామన్నా నో ఛాన్స్ అంటూ రిజెక్ట్ చేస్తుంది. అది కేవలం ఈ హైబ్రిడ్ పిల్లకే సాధ్యమైంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM